www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 18 | ఆదివారం | 22, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥




## ఎన్నికల సిసి ఫుటేజీ ఇవ్వడం కుదరదు!

- రాహుల్ డిమాండ్‌ను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,జూన్ 21 (వార్త వేదిక సూర్య):** లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని ఎన్నికల సంఘ వర్గాలు త్రోసిపుచ్చింది. పోలింగ్ సందర్భంలోని సీసీ టీవీ ఫుటేజ్ బహిరంగ పర్చాలన్న మిగతా 2లో..



## రెవెన్యూ సదస్సుల్లో 8.58లక్షల దరఖాస్తులు

- మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు
- అధికారులతో సమీక్షలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్21(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో భూ సమస్యలకు సంబంధించి మూడు దశల్లో దాదాపుగా 8.58 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏప్రిల్ 14వ తేదీన భూ భారతి చట్టాన్ని ఆవిష్కరించుకున్నామని, నాటి నుంచే రెవెన్యూ వ్యవస్థలో నూతనశకం మిగతా 2లో..

# ప్రపంచశాంతికి యోగామార్గం

- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక
- విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం
- ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వేసిన ప్రధాని
- యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య

**విశాఖపట్టణం,జూన్21(వార్త వేదిక సూర్య):** విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు.

విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు.





ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది.

గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## విశాఖ యోగాంధ్ర సూపర్ హిట్

- యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం
- స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం
- ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి

**విశాఖపట్టణం,జూన్21(వార్త వేదిక సూర్య):** యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'యోగా దినోత్సవం రోజు విశాఖలో రికార్డు సృష్టించబోతున్నాం. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు ఈ కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు. మిగతా 2లో..






## హైడ్రా అంటే.. కూల్చివేతలు కాదు

- పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి
- రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్21(వార్త వేదిక సూర్య):** సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా మిగతా 2లో..

## దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

- నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు
- దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్

**హైదరాబాద్,జూన్21(వార్త వేదిక సూర్య):** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మిగతా 2లో..





## విరుచుకుపడుతున్న ఇజ్రాయిల్

- మరో ముగ్గురు ఇరాన్ టాప్ కమాండర్ల హతం

**టెహ్రాన్,జూన్21(వార్త వేదిక సూర్య):** ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులతో విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో ఇప్పటికే పలువురు కీలక నేతలు, అణు శాస్త్రవేత్తలను కోల్పోయిన ఇరాన్ తాజాగా మరో ముగ్గురు టాప్ కమాండర్లను కోల్పోయింది. దీంతో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కు గట్టి దెబ్బ తగిలింది. ఈ దాడుల్లో మృతి చెందిన కమాండర్లలో ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ ఆయుధ సరఫరా విభాగం కమాండర్ బెహ్నామ్ షాహ్‌రియారీ కూడా ఉన్నట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇజ్రాయెల్ సరిహద్దు నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని పశ్చిమ ఇరాన్‌లో మిగతా 2లో..

## సింగరేణి ఆధ్వర్యంలో సంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్

- వ్యాప్‌కోస్ లిమిటెడ్ సంస్థకు బాధ్యతలు అప్పగింత
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

**హైదరాబాద్,జూన్21(వార్త వేదిక సూర్య):** వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇప్పటికే థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు రంగంలోకి దిగింది. సింగరేణి సంస్థ అప్పగించిన బాధ్యతల ప్రకారం వ్యాప్‌కోస్ లిమిటెడ్ సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ఆధారంగా 500 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ ప్రాజెక్ట్‌ని నిర్మించడానికి సంబంధించిన పూర్తి అధ్యయనం చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో రామగుండం-1 ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్‌ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తిచేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించడానికి మిగతా 2లో..



- వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
- లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
- జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక



## 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత

**సంగారెడ్డి,జూన్21 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరిం చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ మిగతా 2లో..



## పాడి కౌశిక్ రెడ్డికి ఊరట

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**వరంగల్,జూన్21(వార్త వేదిక సూర్య):** హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరె మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఎన్నికల సిసి ఫుటేజీ

# ఇవ్వడం కుదరదు!

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ డిమాండ్ సరైందికాదని కూడా ఇసి అభిప్రాయం వ్యక్తం చేసింది. ఓటర్ల గోప్యత, వారి భద్రతా సమస్యలకు సంబంధించి ప్రజాప్రాతినిధ్య చట్టం 1950/1951లో నిర్దేశిరచిన చట్టపరమైన స్థితికి, సుప్రీంకోర్టు ఆదేశాలకు ఇది విరుద్ధమని చెబుతున్నారు. ఏదైనా సమూహం లేదా వ్యక్తి, ఓటర్లను సులభంగా గుర్తించడానికి వీలుగా ఫుటేజ్‌ను బహిర్గత పర్చడంవల్ల ఓటు వేసిన ఓటర్లు, ఓటు వేయని వారు ఇద్దరూ సామాజిక వ్యతిరేకుల ఒత్తిడి, వాళ్ల నుంచి వివక్ష, బెదిరింపులకు గురవుతారని తెలిపింది. అంతేకాదు, ఉదాహరణకు ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి ఒక నిర్దిష్ట బూత్‌లో తక్కువ ఓట్లు వస్తే, అఅ÷ఎ ఫుటేజ్ ద్వారా ఏ ఓటరు ఓటు వేశారో, ఏ ఓటరు ఓటు వేయలేదో సులభంగా గుర్తించగలుగుతుంది. ఆ తర్వాత, ఓటర్లను వేధించవచ్చు లేదా బెదిరించవచ్చు అని ఎన్నికల సంఘం వర్గాలు అంటున్నాయి. కాగా, తాజాగా జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పక్రియలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీలను బహిరంగ పర్చాలని రాహుల్, కేంద్ర ఎన్నికల సంఘాన్ని రాహుల్ డిమాండ్ చేశారు. ఇలా ఉండగా, ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే సదరు ఎన్నికల పక్రియకు సంబంధించిన సీసీటీవీ కెమెరా రికార్డింగ్‌లు, వెబ్ కాస్టింగ్ , వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. దీనికి సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న ఎన్నికల సంఘం లేఖలు పంపింది. ఈ నేపథ్యమే ప్రస్తుత చర్చకు దారితీసింది. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీ తన స్టాండ్‌ను పలు సందర్భాల్లో సమర్థించుకుంటున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని, ప్రజాస్వామ్యం రిగ్గింగ్‌కు గురైందని ఆరోపిస్తున్నారు. బీజేపీ ఓడిపోయే అవకాశం ఉన్నప్రతి చోట ఇలాగే జరుగుతోందని.. త్వరలో బీహార్‌లోనూ ఆ పార్టీ ఇదే చేయబోతుందని రాహుల్ జోస్యం చెబుతున్నారు.

## హైడ్రా అంటే.. కూల్చివేతలు కాదు

(మొదటి పేజీ తరువాయి)

సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ఫౌండేషన్, ఎక్షు హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ సూచించారు.గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. సర్వే నంబర్ ఒకటి చూపించి.. వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, కచ్చితత్వాన్ని నిర్ధరించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైందన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధరించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత ఉపయోగంగా ఉన్నా.. క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమన్నారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది హైడ్రా లక్ష్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే చెరువులు, నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలను నిరోధించి.. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఓఆర్ఆర్ పరిధిలో వెయ్యికి పైగా ఉన్న చెరువుల పునరుద్ధరణ జరిగి.. పార్కులన్నీ పచ్చగా ఉన్నప్పుడు పర్యావరణ సమతుల్యత సాధించగలుగుతామన్నారు.

## విరుచుకుపడుతున్న ఇజ్రాయిల్

(మొదటి పేజీ తరువాయి)

షాహ్‌రియారీ నడుపుతున్న వాహనంపై బాంబు దాడి జరపడంతో అతను హతమైనట్టు ఐడీఎఫ్ ధ్రువీకరించింది. ప్రాక్సీలకు ఇరాన్ ఆయుధాల స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను పర్యవేక్షించడంలో ఇతను కీలకవ్యక్తిగా ఉన్నట్టు తెలిపింది. లెబనాన్‌లో హెజ్‌బుల్లా, గాజాలో హమాస్, యెమెన్‌లో హౌతీ మిలీటియాకు నేరుగా ఆయుధాల సరఫరాలో ఇతని ప్రమేయం ఉంది. ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణల్లో ఇజ్రాయెల్ పౌరులు, సైనిక బలగాలపై ప్రయోగించిన రాకెట్లు, క్షిపణులను సరఫరా చేయడంలో సాహ్‌రియారీ పాత్ర కీలకమని ఐడీఎఫ్ తెలిపింది. కాగా, ఇజ్రాయెల్ శనివారం ఉదయం జరిపిన మరో దాడిలో ఖుద్స్ ఫోర్స్ పాలస్తీనా డివిజన్ హెచ్ సయీద్ ఇజాదీ మరణించాడు. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న మమాస్ మారణహోమానికి పాల్పడడానికి ముందు ఈ ఘటనకు ఎ÷-లానింగ్, వనరుల సరఫరా వంటివి ఇజాదీ చేసినట్టు ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారంనాడే ఇరాన్‌కు చెందిన మరో కమాండర్ అమిన్ పౌర్ జోడకీ కూడా హతమైనట్టు పేర్కొంది. ఐఆర్‌జీసీ సెకెండ్ డ్రోన్ యూనిట్‌కు ఇతను డిప్యూటీ కమాండర్‌గా ఉన్నట్టు తెలిపింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఈ దాడులు చేపడుతోంది.

## పాడి కౌశిక్ రెడ్డికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో హాజరుపర్చారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. భారాస నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. కాజీపేట కోర్టు.. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి పోరాడుతున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం కేసులో అరెస్టు చేసి, కుట్ర పూరితంగా సెక్షన్లు మార్చారని ఆరోపించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లు సరైనవి కావని తమ న్యాయవాదులు వాదించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించినా కోర్టులో న్యాయం జరిగిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తామంతా ప్రజల్లో ఉండి పోరాడుతామన్నారు.

## ప్రపంచశాంతికి యోగామార్గం

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం 22 వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలతో గిన్నిస్ రికార్డు సాధించారు. రోజూ గంట సేపు యోగా చేస్తే ఎంతో మంచి ఫలితాలు ఉంటాయి. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయి. యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహించుకుంటున్నారు. యోగాను అన్ని క్రీడల్లో భాగం చేయాలి. స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం కల్పిస్తాం. యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా ప్రధాని మోదీ మార్చారు. వికసిత్ భారత్‌లో భాగంగా రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీగా మారుద్దాం. ప్రధాని స్ఫూర్తితో ఏపీలో నెల పాటు యోగాంధ్ర నిర్వహించాం. శరీరం, మనసు, ఆత్మ కలయికే యోగా. దీని వల్ల రోగనిరోధక శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. యోగా ప్రజా ఉద్యమంగా మారింది.. జీవనశైలిలో భాగమైంది. రోజూ గంట పాటు యోగా చేయాలని పిలుపునిస్తున్నా. ఆసియా క్రీడలు, కామన్వెల్త్, ఒలింపిక్స్‌లో యోగాను చేర్చాలి. వన్ ఎర్త్-వన్ హెల్త్ సాధనకు అందరం కృషి చేద్దాం. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా మారింది. ఇందులో భాగంగా 1.44 లక్షల మందికి శిక్షణ ఇచ్చాం. 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మంది యోగాలో పాల్గొన్నారు. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రలో 3 లక్షల మందికిపైగా పాల్గొన్నారు. యోగాంధ్రలో భాగంగా 1.70 కోట్ల మందికి ధ్రువపత్రాలు జారీ చేశాం' అని చంద్రబాబు తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో సంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాప్‌కోస్ లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఆఫ్ అవార్డును అందజేసినట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఈ తరహా ప్రాజెక్ట్ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని సింగరేణి సంస్థ దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టడమే కాక విజయవంతంగా నిర్వహిస్తోందన్న నమ్మకం తమకు ఉందని అన్నారు. ఈ ఎ÷-లాంటును ఏర్పాటు చేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపును, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

జియోలాజికల్, జియోటెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతో పాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య అంశాలు మెకానికల్, ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు, రక్షణ చర్యలు వంటి విషయాలపై సమగ్ర అధ్యయనాన్ని జరిపి డీపీఆర్‌ను రూపొందించాల్సి ఉంటుంది. ఎ÷-లాంట్ నిర్మాణానికి పట్టే సమయం, నిర్మాణపు ఖర్చు, ప్లాంట్ పూర్తయిన తర్వాత ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్తు అమ్మకాలకు గల అవకాశాలు తదితర అనేక విషయాలను డీపీఆర్‌లో పొందుపరచనున్నారు. ప్రస్తుతం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో సుమారు 157 మీటర్ల లోతున భారీ నీటి సంపు ఏర్పడి ఏడాది పొడుగునా భారీ పరిమాణంలో నీరు నిల్వ ఉంటుంది. ఈ నీటిని ఉపరితలంపై నిర్మించనున్న దాదాపు ఇదే పరిమాణం గల మరో భారీ నీటి రిజర్వాయర్ లోకి పగటిపూట సోలార్ విద్యుత్ ద్వారా పంపింగ్ జరుపుతారు. ఈ విధంగా పగటిపూట నింపిన నీటిని భారీ పైపుల గుండా రాత్రివేళ కిందికి పంపిస్తూ ఆ జల శక్తితో, మధ్యలో ఏర్పాటు



చేసిన టర్బైన్లను తిప్పడంతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి పంపిణీ చేసి, అలా అక్కడ నిలువ చేసిన నీటిని కిందికి పంపి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. ఇలా చేయడాన్ని పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ అని పిలుస్తారు. మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో గల భారీ నీటి సంపు, ఉపరితలంలో రిజర్వాయర్ నిర్మించడానికి ఖాళీ ప్రదేశ లభ్యతలు ఇక్కడ ఉండటంతో సింగరేణి మొత్తంలో ఈ ప్రాజెక్ట్‌ని ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రాజెక్ట్ వ్యయం సుమారు రూ.3000 కోట్ల వరకు ఉండవచ్చని అంచనా. అయినప్పటికీ 40 ఏళ్ల పాటు 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ పంప్డ్ స్టోరేజీ ఎలాంటు సింగరేణికి గట్టి ఆర్థిక పరిపుష్టిని కలిగిస్తుంది. వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థ డీపీఆర్ సిద్ధం చేయగానే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచే అవకాశం ఉంది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్‌తో పాటు డైరెక్టర్ ఈ అండ్ ఎండీ. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ఎలానింగ్ కే. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డీఎం సుభాని, జనరల్ మేనేజర్ సీపీపీ ఏ.మనోహర్, జనరల్ మేనేజర్ ÷నాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. సుబ్బారావు, ఇంకా వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, ఏరియా, సంబంధిత జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు .

## రెవెన్యూ సదస్సుల్లో 8.58లక్షల దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభమైందని ఆయన అన్నారు. ఈ చట్టాన్ని దశల వారీగా అమల్లోకి తీసుకొస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో మంత్రి శనివారం సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టు పట్టిందని, విధ్వంసమైన వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.స్వరాష్ట్రంలో ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో భూ భారతికి ముందు భూ భారతి తర్వాత స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. నాటి ప్రభుత్వం ఎంతో గొప్పగా 2020లో తీసుకువచ్చిన ఆర్ఓఆర్ చట్టాన్ని తిరగరాసి పారదర్శక పాలనకు పెద్ద పీట వేస్తూ రైతులు కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పదేళ్లలో రైతులు పడ్డ కష్టాలు, బాధలు ఏ విధమైన సమస్యలను ఎదుర్కొన్నారో చెప్పడానికి ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులే ప్రత్యక్ష నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

### అత్యధికం ఖమ్మంలో

మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు, తర్వాత రెండో దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి చెప్పారు. ఇందులో సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతం పైగా సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, భూ సమస్యలకు సంబంధించి 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8.58 లక్షల దరఖాసులు వచ్చాయని ఆయన వివరించారు.

అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61 వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48 వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు వచ్చాయని ఆయన వివరించారు. రెవెన్యూ సదస్సులకు ముందు రోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను ఇచ్చామని, ఎమ్మార్వో ఆధ్వ ర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించారన్నారు. స్వీకరించిన వాటికి రశీదులను అందచేసినట్లు చెప్పారు. దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు.

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు.

కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ



రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం.

ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది.

హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.


### బూర్గంపాడు ఘటన అనుమానుషం

బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళలపై దాడి అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. బూర్గంపాడు ఘటన సీఎం ఆలోచనలకు అద్దం పడుతోందన్నారు. సీఎంగా అలాంటి వ్యక్తి ఉంటే రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది..? దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చే హామీ ఇదేనా..? దేశ మహిళలకు ప్రియాంకా గాంధీ ఇదే గౌరవం కోరుకుంటున్నారా..? మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతున్న సమానత్వం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్లు కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు. రైతులను చైతన్యం చేసి రైతు భరోసా కోసం పోరాటం చేస్తామన్నారు. దేవుండ్ల మీద ఒట్టు వేసి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతుల పంట రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ఇంత వరకు అమలు చేయలేదన్నారు. బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వకపోవడంతో వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు పంటలు సాగు చేసేందుకు



రూ.3 వడీకి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు తీసుకోన్న పంట రుణాలు చెల్లించి, తిరిగి కొత్త రుణాలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలుపడంతో ఎంతో మంది రైతులు బ్యాంకులో ఉన్న అప్పులు చెల్లించారన్నారు. అప్పులు చెల్లించిన రైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు భరోసా కలిపించేందుకు కేసీఆర్ రైతు బీమా పథకంను అమలు చేయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రైతులు చనిపోతే కేసీఆర్ ప్రభుత్వం రైతు కుటుంబానికి రూ.5 లక్షల భీమా డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. రైతులకు భాకీ ఉన్న రూ.12 వేలు ముందుగా రైతుల ఖాతాలో జమా చేస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పంటల బీమా పథకం అమలు చేస్తామని ప్రకటించి ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశంలో పంటల బీమా పథకంను అమలు చేస్తామని ప్రకటించి, మాట తప్పడం జరిగిందన్నారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలను బంద్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వికారాబాద్, గద్వాల్ జిల్లాలో రైతులు పంట భూములు తీసుకోరాదని పోరాటం చేస్తే బేడిలు వేసి జైల్లో పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు గుణపాఠం చెపేందుకు రైతులు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో రైతు రాజ్యం కాదు బేడీల రాజ్యం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూములు కొనుగోలు చేసేందుకు రియల్ వ్యాపారులు వచ్చే వారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అవసరం కోసం భూములు అమ్మకం చేస్తామని తెలిపినా ఎవరు ముందుకు రావడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జహీరాబాద్‌కు రావడంతో ఎమ్మెల్యే మాణిక్‌రావు నియోజకవర్గ అభివృద్ది కోసం గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయాలని కోరిన ఒక పైసా ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఎక్కడికి పోయినా ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 25 లక్షలు, మున్సిపాలిటీలకు రూ.30 లక్షలకుపైగా నిధులు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఒక ఎమ్మెల్యే ఆడిగిన నిధులు మంజూరు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి రాష్ట్రం పరువు తీస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ గ్రామా పంచాయతీలకు ట్రాక్టరులు పంపిణి చేస్తే డీజీల్‌కు పైసాలు లేక పనులు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయిందన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతరెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం గౌడ్, బాల్‌రెడ్డి, మాణిక్యం, తొంట అంజయ్య, సోమిరెడ్డి, చంద్రాగౌడ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## ఇంటి తలుపు తట్టిన నీటి బిల్లులు

**ప్రజలు తలపట్టుకుంటున్న పరిస్థితి!**

**సులేమాన్ నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏర్వ సరిత మహేష్**



**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో త్రాగునీటి బిల్లుల మోత మోగిస్తున్నట్లు స్థానిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా మంచినీటిని అందించిందని, త్రాగునీటి బిల్లులను వసూలు చేయలేదని వారు గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీలను విస్మరించి, ప్రజలపై బిల్లుల భారం మోపుతుందన్నారు. ఈ సందర్భంగా సులేమాన్ నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏర్వ సరిత మహేష్ ఈ సందర్భంగా ఏర్వ సరిత మహేష్ మాట్లాడుతూ... త్రాగునీటి అవసరమంటే తప్పనిసరి. అలాంటి నిత్యావసరంపై బిల్లులు వేయడం, పైగా గతంలో వసూలు చేయని బిల్లుల్నీ చేర్చి ఒక ఇంటికి రూ.3,500 నుంచి రూ.20,000 వరకూ పంపిణీ చేయడం అన్యాయమైందంటూ మండిపడ్డారు. ప్రజల న్యాయమైన పోరాటం ద్వారా ఈ నిర్ణయానికి తగిన మూల్యం ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

## ఎంపిపిఎస్ ఆర్ కె పురం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, జూన్ 21(వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శనివారం మండల ప్రజా పరిషత్ పాఠశాల (ఎంపిపిఎస్) ఆర్ కె పురం స్థానిక హెడ్ మాస్టర్ హెచ్ఎం బి.కల్పన ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఉన్న పిల్లలతో కలిసి సూర్య



నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రశాంతమైన నిద్ర కోసం ఒత్తిడిని తగ్గించే బాలాసనంతో పాటు శరీరాన్ని రిలాక్స్ చేసి నిద్రను ప్రోత్సహించే సుప్త బద్ధకొనసనం చేయాలని సూచించారు. అలాగే యోగా చేయడం ద్వారా ఆరోగ్యం క్రమశిక్షణను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీ సయ్యద్ రూహీ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక తెలంగాణకు ఆచార్య జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయం

**భారతీయ రాష్ట్ర సమితి డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయన విగ్రహం కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు



ఎస్ వెంకటేష్ కుర్మ మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషి, ధృడ సంకల్పం తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. ఉద్యమకారుడిగా మొదలై మహోపాధ్యాయుడిగా ఎదిగి, తెలంగాణకు దిశానిర్దేశకుడిగా నిలిచిన ఆయన సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకమవుతాయని పేర్కొన్నారు. తెలంగాణ భావజాల విస్తరణకు జీవితాంతం శ్రమించిన జయశంకర్ సార్ సేవలు చారిత్రకంగా నిలిచిపోతాయని, ఆయన ఆశయాలు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆత్మా శక్తిగా నిలిచాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు నోముల రాము యాదవ్, యూత్ అధ్యక్షులు అక్కేం రఘు యాదవ్, ఎడ్లకాడి సూర్యం, సోమ శ్రీనివాస్ గుప్తా, బండ రాజేష్ యాదవ్, మైసి రెడ్డి, జి. రాజు, భాస్కర్ ప్రవీణ్, సరికొండ దుర్గేష్, భూదేవి, అరుణ రెడ్డి, చిరంజీవి, చికెన్ రాజు, సునీల్, అశోక్ కుమార్, కార్తీక్, నాగోరె తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ డివిజన్‌లో ఫాగింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, జూన్ 21(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డ్ ఆఫీస్ కార్యాలయం నందు ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ వర్షకాలంలో పలు జాగ్రతలు తీసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, జగన్, పాకసాయి,సాయి యాదవ్ , కుమార్, మల్లేష్, లత, ఫారిద, లక్ష్మి, భూలక్ష్మి, జయశ్రీ, కృష్ణకుమారి, ప్రసాద్, జగదీష్, ఎఈ సునీత, సూపర్వైజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లతో తెలంగాణకు నష్టం!

**రాజకీయ అధికారం చూపిస్తున్న ఏపీ సర్కార్**

**బోర్డు, అపెక్స్ కౌన్సిల్‌లో చర్చ లేకుండానే బనకచర్ల ప్రాజెక్ట్**

**గోదావరి జలాల్లో మా వాటా తేల్చాకే ముందుకెళ్లాలి: ఎమ్మెల్సీ కోదండరామ్**




**ఎల్‌బినగర్, జూన్ 21(వార్త వేదిక సూర్య):** రాజకీయాలు ప్రజల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. ఎల్బీనగర్‌లో శనివారం జరిగిన రంగారెడ్డి జిల్లా ప్లీనరీ సమావేశంలో అయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులు మెరుగుపరచడం కోసం లోతైన సర్వే జరిగిందన్నారు. పేద, అణగారిన వర్గాలకు న్యాయం చేయడానికి అంతర్జాతీయ నిపుణులతో ఓ కమిటీని ప్రభుత్వం వేసిందన్నారు. ఓ మార్పు మొదలైందని అయితే రాజకీ యం ప్రజల చుట్టూ తిరిగినప్పుడే ప్రభావితంగా ఉంటుందన్నారు. ప్రభుత్వానికి కావలసిన మద్దతు ఇస్తూనే ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్నామన్నారు. పోలవరం - బనకచర్ల లింక్ ప్రస్తుతం చర్చనీయాంశమయ్యిందంటూ ఉమ్మడి రాష్ట్రంలో నదీ జలాల పంపకంలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్న విషయాన్ని గుర్తుచేశారు. మొదట దీన్ని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి నీళ్లను తీసుకుపోయి పోలవరం - బనకచర్లకు కేటాయిస్తే తెలంగాణ నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నీళ్లకు సంబంధించినటువంటి గోదావరి బోర్డులో, అపెక్స్ కౌన్సిల్ లో చర్చ జరగకుండానే సంబంధిత యంత్రాంగాన్ని బేఖాతరు చేస్తూ కేంద్రంతో నేరుగా చర్చలు జరిపి రాజకీయ అధికారంతో ఏపీ సర్కార్ వ్యవహరిస్తుందన్నారు. బనకచర్లపై గోదావరి బోర్డులో చర్చలు జరపాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శులు ధర్మార్జున్, బైరి నరేష్, పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జి కెవి రంగారెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, దార సత్యం, కొత్త రవి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**- ఆరోగ్య సమాజ నిర్మాణానికి యోగా ఆవశ్యకత**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లిలోని జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనుభవజ్ఞులైన యోగా గురువుల మార్గదర్శకత్వంలో యోగాసనాలను ప్రదర్శించారు.అదే విధంగా ఉత్కటాసనం, తాడాసనం, అర్ధ చక్రాసనం, త్రికోణాసనం, వజ్రాసనం, భద్రాసనం, ప్రాణాయామం వంటి వివిధ ఆసనాలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యోగాను భారతదేశం నుండి ప్రపంచానికి అందించిన గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలు యోగాను ఆచరిస్తున్నాయని, ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, వ్యక్తిగత అభివృద్ధి, మరియు



ఐక్యతకు యోగాను ఒక సోపానంగా అంగీకరించాయని తెలిపారు. ఇది ప్రతి భారతీయుడికి గర్వకారణమని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరం యోగాను ఆచరించాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా గురువులు బిందెంగి విమలమ్మ, మర్రి విజయ్ కుమార్, మర్రి ఉమారాణి, పి.వి. పద్మ లక్ష్మి, అరువ రాజులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ ఆడికి జనార్ధన్, డివిజన్ సీనియర్ నాయకులు రావుల భాస్కర్, ఎన్ని శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, సంతు గౌడ్, ఆడికి మహేందర్, తలారి చిన్న, మన్మోహన్ రెడ్డి, వినయ్ రెడ్డి, రమేష్ రెడ్డి, జగన్ రమణ, బొమ్మరాజు సురేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, నరసింహ, పుస్తకాల నందు, శంకర్ రఘు, రవి వల్లూరు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కిరణ్, కురుమూర్తి, లక్ష్మి, జయంతిలతో పాటు కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనే, శ్వాసగా, ధ్యానగా బతికిన వ్యక్తి జయశంకర్

**మండల కేంద్రంలో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనంతరెడ్డి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మసంఘం మండల అధ్యక్షుడు సంతోష్‌చారి**

**మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 21( వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ధ్యాసగా బతికిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి, మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు సంతోష్ కుమార్ చారిలు పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత దివంగత నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి మండల విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనం గా నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్ ది ప్రత్యేక స్థానమన్నారు. జయశంకర్ సార్



మార్గంలో కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైందని చెప్పారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బాధిత సమాజం గళం విప్పినప్పుడు.. విద్యావంతులు కలం పట్టాలి అనే ఉద్బోధను జీవితాంతం ఆచరించిన జయశంకర్ సార్ నడిచిన దారిని అనుసరించటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు వడ్ల నర్సింహ్మాచారి, రాజగో పాల్ చారి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా నేతాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో యోగాసనాల ప్రదర్శన

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు మమత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.

యోగా శిక్షణ కార్యక్రమంలో సమన్వయకర్త ఐ. లక్ష్మి నేతృత్వంలో విద్యార్థులకు ధ్యాన శ్లోకాలు, తడాసనం, వజ్రాసనం, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం వంటి ఆసనాలు నేర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

యోగా చేయడం వల్ల విద్యార్థుల్లో శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుంది. రోజూ యోగ వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, చదువుల్లోనూ, ఆటల్లోనూ చురుకుదనం కనబరుస్తారు. అని అన్నారు.అలాగే, విద్యార్థుల భవిష్యత్ శ్రేయస్సు దృష్ట్యా ప్రతి పాఠశాలలో వారానికి కనీసం ఒక్కసారైనా యోగా క్లాస్ నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.




ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ...

యోగ సాధన ద్వారా విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. చిన్ననాటి నుండి యోగాన్ని అలవాటు చేసుకోవడం వల్ల ఒత్తిడిని అధిగమించగలగడం సులభం అవుతుంది అన్నారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ప్రాథమిక యోగ ఆసనాలు నేర్పించడంతో పాటు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, యాదమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

## యోగా అంటే కేవలం వ్యాయామం కాదు - జీవితాన్ని మార్చే మార్గం

**యోగ గురువు మోటివేషన్ స్పీకర్ మహేందర్ గురు**

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను గణేష్ నగర్ ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ యోగా గురువు, మోటివేషన్ స్పీకర్ మహేందర్ గురు సారథ్యంలో ఈ



కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో యోగా గురువు, మోటివేషన్ స్పీకర్ మహేందర్ గురు సహకారంతో వివిధ యోగాసనాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా మహేందర్ గురు మాట్లాడుతూ... యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు. ఇది మనస్సు, శరీరం, ఆత్మను ఏకం చేసే శక్తివంతమైన సాధనము.



ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచుతూ, శారీరక - మానసిక ఆరోగ్యాన్ని సమతుల్యం చేసే ప్రాచీన భారతీయ సంపద,అని పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతీ ఏడాది జూన్ 21న జరపడం దీని ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేయడం కోసమని ఆయన వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ... మా పాఠశాలలో ఇలాంటి ప్రాముఖ్యమైన కార్యక్రమం నిర్వహించడం గర్వంగా ఉంది.

విద్యార్థుల్లో ఆరోగ్యపరమైన అవగాహనను పెంపొందించడం అత్యంత అవసరం. యోగా క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిం చేందుకు ఎంతో ఉపయుక్తమైన మార్గం,అని తెలియజేశారు. అలాగే, మహేందర్ గురు, నవయువ యూత్ క్లబ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ మురళి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే చోటు నాలెడ్జ్ సెంటర్ మాత్రమే

**బక్కి వెంకటయ్య, ఎస్సీ, ఎస్టీ కమీషన్ రాష్ట్ర చైర్మన్**

**సామాజిక పరివర్తన కోసం పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కృషి అభినందనీయం**

**డాక్టర్ రియాజ్, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్**

**పూలే అంబేద్కర్ చిత్ర పటాలకు చైర్మన్ తో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**






**భువనగిరి, జూన్ 21(వార్త వేదిక సూర్య):** మహనీయుల చరిత్రలను భవిష్యత్ తరాలకు అందించే చోటు నాలెడ్జ్ సెంటర్ మాత్రమే అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఈరోజు పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక వెటర్నరీ శాఖ సమావేశ హాల్లో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పూలే అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ మహనీయులు జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ల సామాజిక ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. భువనగిరిలో ఏర్పాటు చేసిన పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ తన కార్యక్రమాల వల్ల భవిష్యత్ తరాలకు మంచి విజ్ఞానాన్ని అందివ్వాలని ఆకాంక్షించారు, సమాజంలో విజ్ఞానం ద్వారా మాత్రమే సామాజిక అంతరాలు ఛేదించవచ్చాన్నారు.

రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ సమాజంలో సామాజిక పరివర్తన తీసుకురావడం కోసం కృషి చేస్తున్న పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కృషి అభినందనీయమని, ఆపేరుతో నాలెడ్జ్ సెంటర్ నడపడమే గొప్ప ఆలోచన అని అన్నారు. చదువు వల్ల మాత్రమే ఉన్నత భవిష్యత్ ఉంటుందని ప్రతీ ఒక్కరూ దినపత్రికలు చదవాలని దీనివల్ల విజ్ఞానం అందుతుందని అన్నారు. గౌతమ బుద్ధుడి కాలం నుండి జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం అయిందని, ప్రతీ పౌరుడికి సామాజిక స్పృహ ఉండాలని అది పుస్తక పఠనం ద్వారా సాధ్యమవుతుంది అన్నారు. ఇలాంటి నాలెడ్జ్ సెంటర్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుకు కృషి జరగాలని అన్నారు.

ప్రతీ విషయంలోను సమగ్ర అవగాన ఉంటే సమాజంలో ముందుకు వెళ్ళడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తే మాట్లాడుతూ ఇలాంటి నాలెడ్జ్ సెంటర్లను ప్రోత్సహించేందుకు తప్పకుండా సహకారాన్ని అందిస్తామని ప్రాధమికంగా వెంటనే నాలెడ్జ్ సెంటర్ కి దినపత్రికలు అందించే ఏర్పాటు చేస్తామని అన్నారు. నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు బానోతు భాస్కర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో సీనియర్ జర్నలిస్ట్ ఎస్ మల్లారెడ్డి. దళిత బహుజన ఫ్రెంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ లు ప్రసంగించారు. భువనగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కనకుంట్ల శ్రీరేఖ బాబురావు, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, సంతోషిమాత దేవాలయ కమిటీ మెంబర్ నాగరం శంకర్, మాజీ కౌన్సిలర్ బట్టుపల్లి అనురాధ సందేశాలు ఇచ్చారు. నిర్వాహకులు, స్వరూప, సురుపంగ శివలింగం, దొడ్డి యాదగిరి, బొట్ల రమేష్, నాయకులు ఇటుకల దేవేందర్ మాదిగ, మేడి కోటేష్, రాము, అందే సాయి, రమేష్ కోటి , ఎస్. జైపాల్, డిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. సత్తయ్య, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, నర్సింహా నాయక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకుడు బీర్ల ఐలయ్య:తొర్ర విష్ణు నేత



**ఆత్మకూరు (ఎం), జూన్ 21(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు మాట్లాడుతూ మచ్చలేని రాజకీయ నేత , నిస్వార్థ సేవలకు చిరునామా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అని అన్నారు . అధికారం ఉన్న లేకున్నా పదవులు ఉన్న లేకున్నా ప్రజా సేవే ధ్యేయంగా ప్రజల సమస్యలను తీర్చటమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్న డైనమిక్ లీడర్ బీర్ల ఐలన్న మీద అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కోరారు . బీర్ల ఫౌండేషన్ ద్వారా ఎందరికో సహాయ సహకారాలు అందించిన బడుగు బలహీన వర్గాల పెన్నిధి , జన నేత బీర్ల ఐలయ్య మన నియోజకవర్గానికి శాసన సభ్యులుగా ఉండడం మన అదృష్టం అని అన్న అంటే చాలు నేను వున్న అని అభయం ఇచ్చే ఐలన్న పై మతి భ్రమించి మాట్లాడుతున్న నేతలు కండ్లు పెద్దగా చేసుకొని చూడాలని అభివృద్ధి విషయంలో మీ పాలనలో ఎలా చేశారు.

ప్రస్తుతం ప్రభుత్వ విప్ గా బీర్ల ఐలయ్య బాధ్యతలు తీసుకున్న తరువాత అభివృద్ధి ఎంత వేగంగా జరుగుతుందన్న విషయాన్ని గమనించాలని అభివృద్ధి అంటేనే ఐలన్న అని ప్రజా పాలన సాగిస్తున్న ఐలన్న తో మీకు పోలిక ఎక్కడ అని అన్నారు . ఇకనైనా బుద్దిగా ఉంటూ ప్రజా పాలన ప్రభుత్వానికి , ప్రజలకు మద్దతుగా ఉండాలని సూచించారు. అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఈనెల 26న జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా**

**రామన్నపేట, జూన్ 21(వార్త వేదిక సూర్య):** ఈనెల 26వ తేదీన మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేసారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా తెలిపారు. ఈ మహాసభలు సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక పోరాటాలు చేయడానికి దోహద పడతాయని అన్నారు. కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాద గిరి, రెబ్బసు రాములు, ఊట్కూరి. భగవంత, శివరాత్రి సమ్మయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమళ్ళ ముత్తయ్య, శ్రీరామోజు నర్సింహ్మ చారి ఊట్కూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలి

**జలాల్‌పూర్ గ్రామంలో ఆందోళన చేస్తున్న నాయకులు గ్రామస్తులు**



**భూదాన్ పోచంపల్లి, జూన్ 21(వార్త వేదిక సూర్య):** మండలంలోని జలాల్ పూర్ గ్రామం 80 సర్వే నెంబర్లలో పేదలందరికీ ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం 80 సర్వే నెంబర్లలో గ్రామస్తులు గుడిసెలు వేశారు . ఈ సందర్భంగా నాయకులు గ్రామస్తులు మాట్లాడుతూ జలాల్ పూర్ గ్రామంలో చాలా మంది నిరుపేదలు ఉన్నారని, ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చేవరకు పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత 70 సంవత్సరాల నుండి 80 సర్వే నెంబర్లలో భూమి కబ్జాలో ఉండి సాగు చేసుకుని జీవిస్తున్నామని గ్రామంలో ఉన్న పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చాక, మిగతా భూమిని వేరే వారికి ఇవ్వాలని అన్నారు. ఇటీవల 80 సర్వే నెంబర్ భూమిలో ఐదు ఎకరాలను మార్కెట్ యార్డుకు ఏర్పాటు చేయడం జరిగిందని, తెలిపారు. అధికారులు పోలీసుల బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని, బెదిరింపులు చేసిన పోరాటాలు ఆగవ ని , గ్రామంలో నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఉద్యమిస్తామని నాయకులు తెలిపారు. స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి , ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డిలు సంఘటన ప్రదేశానికి చేరుకుని. ఆందోళన కారులను శాంతింప చేసేందుకు ప్రయత్నించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు గోరంటి ప్రదీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పాలకూర్ల ఆగయ్య గౌడ్ , నాయకులు గుండ్ల భాస్కర్ పర్వతం రంగయ్య,శాపాక స్వామి,పున్న నరేష్ కుమార్, గుండ్ల శ్రీరాములు, బైరు శివాజీ, గుండ్ల మహేష్, గుండ్ల పరమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ డాక్టర్‌ను వెంటనే నియమించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**మోత్కూరు, జూన్ 21(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ ఆసుపత్రి కేంద్రం ఉన్నప్పటికీ డాక్టర్ లేక ప్రజలకు ఆయుర్వేద వైద్యసేవలు అందడం లేదని వెంటనే డాక్టర్ ను నియమించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం నాడు (ఆయుష్) ఆయుర్వేద డాక్టర్‌ను నియమించాలని కోరుతూ, మండల కేంద్రంలోని (పీహెచ్‌సీ) ప్రాథమిక ఆరోగ్య కేందం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ డిప్యూటేషన్ పై వెళ్లి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న డాక్టర్ ను నియమించక పోవడంతో ప్రజలకు




ఆయుర్వేద వైద్యసేవలు నిలిచిపోయి, వైద్యశాల నిరూపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం ఒక పార్మిస్ట్, అటెండర్ మాత్రమే అందుబాటులో ఉన్నారని, రోగులను పరీక్షించే డాక్టర్ లేకపోవడతో మందులు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయుష్ డాక్టర్‌ను నియమించడంతో పాటు మందులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య, కొంపల్లి బుచ్చయ్య, కొంపల్లి గంగయ్య, కొంపల్లి నర్సయ్య, ప్రకాష్, గంటెపాక రాంమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే మానసిక ప్రశాంతత : ఎంఈఓ ప్రభాకర్

**యోగాలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు విద్యార్థులు**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 21(వార్త వేదిక సూర్య):** యోగాతోనే మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యము లభిస్తుందని ఎంఈఓ ప్రభాకర్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బోధి ధర్మ యోగ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలని సూచించారు. యోగా శిక్షకురాలు కొయ్యడ సంధ్య ఆధ్వర్యంలో యోగపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యోగాసనాలు చేశారు. 2025 సంవత్సరంలో మండలంలో ఎస్ఎస్సి లో ప్రథమ ర్యాంక్ సాధించిన



విద్యార్థులకు శాలువా కప్పి షీల్డ్ ను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు రాజారెడ్డి , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి , యోగా శిక్షకురాలు కొయ్యడ సంధ్య, హెల్త్ అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ,విడం రామనాథం , ప్రధాన కార్యదర్శి చింతకింది కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, సీత కృష్ణ , ప్రతినిధులు కొండమడుగు మల్లేష్, కడవే రు చంద్రశేఖర్, సిలువేరు బాల నరసింహ, దోర్నాల బాలరత్నం, కొయ్యడ లింగస్వామి, సిరిమల్లె పరమేష్, విడం విష్ణు, ఈ పూరి ముత్యాలు,వనం వెంకటేష్, భావండ్ల రాజు, స్కైలాబ్,బాలరాజు, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.






# క్రమం తప్పకుండా యోగ చేయాలి

**- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 21(వార్త వేదిక సూర్య):** క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష అన్నారు. శనివారం నాడు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రామన్నపేట కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. అక్కడ యోగ మాస్టర్ చందన గైడెన్స్ ప్రకారం జడ్జీ తో పాటు పాల్గొన్న వారందరూ వివిధ రకాల ఆసనాలు చేస్తూ మానసికంగా, శారీరకంగా వత్తిడి ల నుండి విముక్తి పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అనేది జీవితంలో వ్యక్తి రోజు వారీగా చేసే పనులలో ఎంతో ట్రేస్ కి గురై ఉంటారు కావున ప్రతి రోజు కొంత సమయం కేటాయించడం వల్ల మనస్సు, తేలికపడి యాక్టివ్ గా ఉంటూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు అడ్వకేట్ లు, లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు, విద్యార్దులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనాజిపురంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**భువనగిరి,జూన్ 21(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ కొండూరు సత్తయ్య హాజరై పకృతిలో సూర్య నమస్కారాలు ఎలా చేయాలో వివరించారు. సూర్యునికి నమస్కారం చేయడం మన ఆరోగ్యానికి మేలు చేసిందని తెలిపారు. ప్రాణాయామం గురించి వివరిస్తూ ప్రకృతి ఆరోగ్యంగా ఉంటే మన శ్వాస కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. యోగా చేసిన తర్వాత ఒక పర్యావరణ కి పనికి వచ్చే పని చేయాలని అన్నారు. మొక్కకు నీళ్లు పోయాలి, తరగతి క్లీన్ చేయాలి, చెత్త కాగితాలు ఎత్తుతాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మోత్కూరులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మోత్కూరు, జూన్ 21(వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు బా జ.పా. మోత్కూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షులు చాడ మంజుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో యోగ



కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ మార్గాన్ని అనుసరించ వల్సిన అవసరం ఉందని యోగా వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు అనంతరం యోగా గురుజి లక్ష్మయ్య గౌడ్ ను ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరుశ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రోగ్రామ్ ఇంచార్జి పోచం సోమయ్య, పట్టణ సీనియర్ నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేశం, పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరిప్రకాష్ ,కొత్తకొండ ఉషారాణి ,మధు సోమేశ్వరి, ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ , పట్టణకార్యదర్శులు తీగల శ్రీధర్ గౌడ్, వంగాల శ్రీను ,బీసు మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 21/06/2025,** శనివారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 38,83,747/-**

**శ్రీ స్వామి వారికి 1740 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 87,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,44,750/- |
| కైంకర్యములు | - | 3,100/- |
| సుప్రభాతం. | - | 8,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 2,42,400/- |
| వ్రతాలు | - | 1,76,800/- |
| వాహన పూజలు | - | 13,500/- |
| VIP దర్శనం | - | 4,20,000/- |
| ప్రచారశాఖ | - | 23,250/- |
| పాతగుట్ట | - | 35,370/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 4,55,000/- |
| యాదఋషి నిలయం | - | 1,18,390/- |
| సువర్ణ పుష్పార్చన | - | 80,116/- |
| శివాలయం | - | 9,200/- |
| శాశ్వత పూజలు | - | 15,000/- |
| పుష్కరిణి | - | 1,100/- |
| ప్రసాదవిక్రయం | - | 13,01,330/- |
| లాకర్స్ | - | 320/- |
| అన్నదానం | - | 15,174/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 6,31,430/- |
| ఇతరములు | - | Nill |






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## నేడు మోడీ 11 ఏళ్ల పరిపాలనపై పాటిమాట్లలో వికసిత్ సంకల్ప సభ

**మోత్కూరు, జూన్ 21(వార్త వేదిక సూర్య):** భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పరిపాలన పై వికసిత్ భారత్ సంకల్ప సభను భాజపా ఆధ్వర్యంలో ఈనెల 22న మండలంలోని పాటిమట్ల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు గూడె మధుసూదన్ యాదవ్ శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పాటిమట్ల సాయంత్రం గంటలకు జరిగే ఈ సభకు బా.జ.పా సూర్యా పేట జిల్లా అధ్యక్షులు చల్ల శ్రీలత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామ చంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని, భాజపా కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సామేల్

**మోత్కూరు, జూన్ 21(వార్త వేదిక సూర్య):** ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అడ్డూరి లక్ష్మణ్ కుమార్'ను శనివారం నాడు హైదరాబాద్‌లోని తమ శాఖ అధికారిక చాంబర్‌లో



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు సామేల్ శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటన తెలిపారు..

## వరుణ దేవుడు కోసం మహిళలు ప్రత్యేక పూజలు

**మోత్కూరు, జూన్ 21(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరేగూడెం గ్రామంలో వర్షాభావ పరిస్థితులు మధ్య శనివారం నాడు మహిళలు వరుణ దేవుని కోసం నాలాబండపై సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు.



రోహిణి , కత్తెర కురిసిన వర్షాలు మృగశిర కార్తె దాటి పోతున్న వరుణ దేవుడు కనుకరించక పోవడంతో గ్రామ మహిళలు ఒక్కటై వరుణ దేవుడయ్య వర్షాలు కురిపించి మాపై దయ చూపవయ్య అంటూ నాలా బండపై భక్తి పూజలు చేశారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 21(వార్త వేదిక సూర్య):** ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన భూధాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం యాకరి యాదమ్మ సుశీల దంపతులకు చెందిన యాకరీ ప్రశాంత్ (30) పెద్ద కుమారుడైన సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పొలం పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి చేరుకుని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రశాంత్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లిదండ్రులు పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. తల్లి ఇంటికి వచ్చి చూడగా ప్రశాంత్ ఉరి వేసుకుని మృతదేహం కనిపించడంతో భయంతో బయటకు వచ్చి ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించింది. వెంటనే మృతదేహాన్ని కిందికి దించారు. ఈ సంఘటన విషయమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు. మృతుడు ఏ విధంగా చనిపోయడని వివరాలు తెలియ రాలేదు . మృతుడి దగ్గర ఉన్న ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## హత్యాయత్నం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి వినతి పత్రం అందిస్తున్న బాధితుడు సుంకరి రవి**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 21(వార్త వేదిక సూర్య):** మండలంలోని కప్రాయపల్లి గ్రామానికి చెందిన (ఈనెల 15న) గ్రామకంఠం భూమి విషయంలో గ్రామానికి చెందిన దళితుడు సుంకరి రవికుమార్ పై హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి



వెంకటయ్యకు శనివారం జిల్లా కలెక్టరేట్లో బాధితులు వినతి పత్రం అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఎర్రబోతు మధుసూదన్‌తో పాటు ఎర్రబోతు నరసింహ, ఎర్రబోతు శ్యాం బాబు, ఎర్రపోతు ప్రభాకర్ కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయ పరచి హత్య యత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేవలం ఒకరిపైనే కేసు నమోదు చేశారని, మిగతా ముగ్గురిని వదలయ్యడంతో వారు గ్రామంలో స్వేచ్ఛగా తిరగడంతో పాటు చంపు తానని నన్ను బెదిరిస్తున్నారని, వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు.

## ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్‌కు సన్మానం

**- ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో దళిత సమస్య లపై వినతిపత్రం అందజేత**

**ఆత్మకూరు (ఎం), జూన్ 21(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కార్యాలయం కు సమీక్ష సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి ఎంఎస్పీ ఎమ్మార్పి యస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం

యాదాద్రి భువనగిరి జిల్లాలోని దళిత సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఈ క్రింది అంశాలపై వినతి పత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. 1) తొలివిడత దళిత బంధు పథకం క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా లో లబ్ది పొందిన దళిత బంధు లబ్ది దారులలో పూర్తి అమౌంట్ వేయకుండా ఉన్న పెండింగ్ మొత్తాల నిధులను విడుదల చేయాలి. 2) జిల్లా లో అన్ని గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలనుండి ప్రభుత్వ భూములు సేద్యం చేసుకుంటూ భూములపై ఖాబ్జా లో ఉన్న నిరుపేద దళితులకు ప్రభుత్వం పట్టాలు జారీ చేయాలి.





3)యాదాద్రి పట్టణం లో 314 సర్వే నంబర్ లో సుమారు 10 సంవత్సరాలనుండి ఖబ్జా లో ఉన్న ప్రభుత్వ భూమికి అంబేద్కర్ భవన్ పేరిట పట్టా ఇవ్వాలి. అంబేద్కర్ భవన్‌కు నిధులు కేటాయించాలి. 4) ప్రతి నెల వివిధ మండలాల్లో ని ఏదేని ఒక గ్రామంలో నిర్వహిస్తున్న సివిల్ రైట్స్ డేను నామమాత్రంగా నిర్వహించకుండా సంబంధిత అధికారులు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో పర్యటించి అందరు అధికారులు హాజరై ప్రజలకు హక్కులపై అవగాహణ కల్పించాలి. పై అంశాలపై వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులునల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, మాదిగ ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జిల్లా నాయకులు బండారి శివశంకర్ మాదిగ,అకారపు లక్ష్మీనారాయణ మాదిగ,గంధమల్ల భిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కంసాన్‌పల్లి, బొమ్మను పాడు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

**మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ చక్రవర్తి**

**నారాయణపేట, జూన్ 21(వార్త వేదిక సూర్య):** నారాయణపేట జిల్లాలోని కంసాన్ పల్లి, బొమ్మన్ పాడు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ చక్రవర్తి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవేసవికాలం నుండి ఇప్పటివరకు బస్సు ప్రయాణ సౌకర్యం లేక దాదాపుగా నాలుగు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు గతంలో మూడు నాలుగు సంవత్సరాల క్రితం నారాయణపేట డిపో నుండి బొమ్మను పాడు, కంసాన్ పల్లి, రేణువట్ల గ్రామాల మీదుగా మద్దూరు వరకు రోజుకు నాలుగుసార్లు వచ్చే బస్సు రాను రాను కేవలం రెండే పూటలా వస్తున్నది, అది కూడా ఉదయం స్కూలు పిల్లలు బయలుదేరే సమయానికి మరియు సాయంత్రం స్కూలు కాలేజీ పిల్లలు ఇంటికి చేరుకునే సమయానికి ఈ రెండు పూటలు మాత్రమే బస్సు రావడం వల్ల ఒకవైపు స్కూల్ విద్యార్థులు మరియు కాలేజీ విద్యార్థులు దాదాపుగా నాలుగు గ్రామాల ప్రజలు ఈ బస్సులో నిలబడడానికి కూడా సరిగ్గా స్థలం సరిపోనంతలో ప్రయాణించే వారు, ప్రస్తుతం స్కూల్లు, కాలేజీలు ప్రారంభమై రెండు వారాలు గడిచిన కూడా ఇప్పటికీ బస్సు ఈ గ్రామాలకు రాకపోవడంతో అటువైపు స్కూలు విద్యార్థులు కాలేజీ విద్యార్థులు మరియు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కంసాన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గోపీచంద్ నారాయణపేట ఆర్టీసీ డిపార్ట్మెంట్లో పనిచేసే సమయంలో మా గ్రామాలకు బస్సు రెగ్యులర్గా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వచ్చేది ఇప్పుడేమో నాలుగు పూటలు పోయి రెండు పూటలు అయింది ప్రస్తుతం ఆ రెండు పూటలు కూడా బస్సు రాకపోవడంతో విద్యార్థులు ప్రజలు ప్రయాణ సౌకర్యం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గత సంవత్సరం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారికి గ్రామానికి సంబంధించిన యువకులు మంగు శీను



తదితరులు వెళ్లి అడగగా ఎమ్మెల్యే చొరవతో డిపో మేనేజర్ లావణ్య మేడం అలాగే వేస్తామని చెప్పడం జరిగింది. కానీ ఆ రెండు పూటలు మాత్రమే రావడంతో అనుకోని ఇక్కట్లతో అలా గడిచిపోయింది, ప్రస్తుతం ఒక పూట కూడా రాకపోవడంతో నారాయణపేట జిల్లాలో ఉన్నత చదువుల కొరకు వెళ్లే స్కూల్ విద్యార్థులు కాలేజీ విద్యార్థులు మరియు రైతులు ప్రజలు కనీసం రోగం వచ్చినప్పుడు జిల్లా సర్కారు దవాఖానకు వెళదామన్నా కూడా ఆటో కిరాయికి మాట్లాడి తీసుకువెళ్లే పరిస్థితి ఏర్పడింది, మా గ్రామాల నుండి నారాయణపేట కూరగాయల మార్కెట్ కి అత్యధిక కూరగాయలు తీసుకొని వెళ్లేవాళ్ళం ఇప్పుడు కిరాయి మాట్లాడుకుని తీసుకొని వెళ్లాల్సి వస్తుంది, అందుకే బస్సు సౌకర్యం లేకపోవడంతో నారాయణపేట జిల్లా మరియు మద్దూర్ ప్రయాణానికి... స్కూల్ విద్యార్థులు. కాలేజీ విద్యార్థులు, రైతులు మరియు ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అందుకనే దయచేసి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కి మరియు డిపో మేనేజర్ లావణ్య మేడంకి చేతులెత్తి దండం పెడతాం... మా గ్రామానికి బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించండి. ప్రైవేట్ వాహనాలలో ప్రయాణాన్ని బందుచేసి ప్రమాదాల బారినుండి కాపాడండి. మళ్లొకసారి అడుగుతున్నాం దయచేసి మూడు నాలుగు సంవత్సరాల క్రితం లాగే మా గ్రామాలకు నాలుగు లేదా ఐదు పూటల బస్సు సౌకర్యం కల్పించగలరని వేడుకుంటున్నాము. మా గ్రామాల స్కూల్స్, కాలేజీ విద్యార్థినుల మరియు రైతుల, ప్రజల బస్సు సౌకర్య సమస్యను ఎమ్మెల్యే చిట్టెంపార్ణిక రెడ్డి గారు చొరవ తీసుకొని వెంటనే మా గ్రామాలకు బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించగలరని అలాగే డిపో మేనేజర్ లావణ్య మేడం ఈ సమస్యని వెంటనే పరిష్కరించగలరని కోరుతున్నాను అని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధికి దాతల తోడ్పాటు అభినందనీయం..

**- రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి**

**మోత్కూరు, జూన్ 21(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు దాతలు తోడ్పాటు అందించడం అభినందనీయమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మి నర్సింహ్మ రెడ్డి అన్నారు. శనివారం నాడు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో చదువుకున్న ఎందరో పూర్వవిద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ తోడ్పాటు అందిస్తున్నారని ఈ పాఠశాలలో సుదీర్ఘకాలం ప్రధానో పాధ్యాయులుగా పని చేసిన దివంగత తాదూరు కృపాకర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడైన తాదూరు మనోరంజన్ రెడ్డి దాతగా సుమారు రెండున్నర లక్షలు ఇచ్చి ముఖద్వారం ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమానికి ముందుగా నిర్మాణ దాత తాదూరు






మనోరంజన్ రెడ్డి ద్వారాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రామారావు వివిధ పార్టీల నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుండగోని రామచంద్రు, మాజీ సర్పంచి బయ్యని పిచ్చయ్య రెడ్ క్రాస్ ప్రతినిధులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ,చేతరాశి అంజయ్య సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ దబ్బేటి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు

**మోత్కూరు, జూన్ 21(వార్త వేదిక సూర్య):** ఈ ఏడాది మార్చి -ఏప్రిల్ లో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల మోత్కూరు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించిన దేవినేని అర్చన, కాటం శివాని ,ఎడ్ల అక్షయ, శ్రీ పి రోషన్ నాగసాయి ,బి సుష్మ ,శ్రీ ఎన్ గణేష్ , లతో పాటు బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం శివానికి హైదరాబాద్ చెందిన ప్రముఖ డాక్టర్ రామారావు శని వారం నాడు ఒక్కొక్కరికి 5116 నగదు ప్రోత్సాహకాన్ని అందజే శారు.

ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలో



నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు రానున్న రోజుల్లో మరెన్నో విజయాలు సాధించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు ఉన్నా తన వంతు నిరంతరం సహకరిస్తారని భరోసా కల్పించారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య, దేవినేని అరవిందరాయుడు, మర్రి జయ శ్రీ, వెంకట్ రెడ్డి, రాంప్రసాద్, వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పలు పార్క్‌లో యోగాసనాల ప్రదర్శన

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సరూర్ నగర్ ప్రియదర్శిని పార్క్ మరియు వనస్థలిపురం రైతు బజార్ వెనుక ఉన్న బాంబు ట్రీ పార్క్ లో పలు యోగాసనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగ. మానసిక, శారీరక పటిష్ఠత యోగాతో సాధ్యం అని తెలిపారు. మనకున్న సమయంలో ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటా యించుకొని, మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యవంతమైన



జీవితం అనుభవించాలని కోరారు. చిన్న, పెద్ద, ప్రతి ఒక్కరూ పలు యోగ ఆసనాలు చేయడం వల్ల మన శరీరానికి శక్తి రావడమే కాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది తెలిపారు. అలాగే కొద్దిసేపు ఎండలో నిల్చుంటే “విటమిన్ డి” కూడా సంవృద్ధిగా లభిస్తుంది అని అన్నారు. యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ మరియు ఏకాగ్రత పెరిగేకొద్ది ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని అది మనస్సును, ఆత్మను,



శరీరాన్ని ఏకం చేసే మహోన్నతన సాధనం అని అందరూ ప్రతి రోజు ఈ యొక్క యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రపంచ వైద్య శాస్త్రం కన్నా మన భారతీయ యోగ చాలా గొప్పది. ప్రతిరోజూ యోగ చేద్దాం. ఆరోగ్యవంతులుగా ఉందాం. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, చింతల రవికుమార్, శ్రీశైలం యాదవ్, వరప్రసాద్ రెడ్డి, భాస్కర్ గంగపుత్ర, తిలక్ రావు, రాకేష్, అశోక్, శ్రీధర్, రవి, శివ శంకర్, మిట్ట రామ్మోహన్, సత్తిరెడ్డి మరియు యోగ గురువులు ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్నేషనల్ యోగ డేను ఘనంగా జరుపుకున్న అక్షర విద్యార్థులు

**ధంతలపల్లి, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** ధంతలపల్లి మండల లోని స్థానిక అక్షర పాఠశాలలో ఇంటర్నేషనల్ యోగ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ధ్యానం, ప్రాణయమాలు, సంకల్పం, శాంతి మంత్రం వంటివి నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పాఠశాల కర్స్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ సింగరపు యాకయ్య మాట్లాడుతూ బాల్య దశలోనే ప్రతి విద్యార్థికి శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి సూర్యోదయానికి ముందే మేల్కొని సూర్య నమస్కారాలతో పాటు ధ్యానం, యోగాసనాలు చేయడం ద్వారా ప్రతి విద్యార్థికి ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవన విధానంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ధ్యానం మరియు యోగాసనాలను ఉత్తమ ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి శ్రీధర్,రఘురామ్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## ఘనంగా కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**దేవరకొండ,జూన్ 21(వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల విద్యాధికారి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన జీవితంలో యోగ నేర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండి, మానసిక ప్రశాంత ద్వారా, ఏకాగ్రతతో చదివి గొప్ప వ్యక్తులు కావడానికి కచ్చితంగా దోహదపడుతుందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచంలోని 200 దేశాల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నాయని, యోగాని ప్రపంచానికి పరిచయం చేసిన భారతీయులుగా మనమందరం గర్వపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**దేవరకొండ,జూన్ 21(వార్తా వేదిక సూర్య):** స్థానిక కొండమల్లేపల్లి సాయి సిద్ధార్థ పాఠశాల నందు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు యోగ సాధన లక్ష్యసాధనకు మార్గం చేరువ అవుతుందని కొండమల్లెపల్లీ పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి అన్నారు.






అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం పాఠశాలలో చిన్నారులకు యోగ, ఆసనాలు, ధ్యానం పై అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యంతో పాటు శరీర దారుఢ్యం పెంపొందించుకునేందుకు యోగా ఎంతో దోహదపడు తుందని తెలిపారు. ఈ సంవత్సరం ప్రతినిత్యం తమ పాఠశాలలో యోగా తరగతులను ధ్యానం, తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్యానం పై అవగాహన కల్పించడంతో పాటు, యోగ ఆసనాలను పాఠశాలకు చెందిన పి ఈ టి చందు, సంధ్య యోగాసనాలు చేసి విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్ రావు ఇన్చార్జి రాణి, ఉపాధ్యాయులు రాజు, రేఖ, సఫియా, ప్రసాద్, షమీనా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ గుర్తింపు లేని ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అధ్యక్షులు వల్ల మల్ల ఆంజనేయులు

**దేవరకొండ, జూన్ 21(వార్తా వేదిక సూర్య):** ఏఐఎస్ఎఫ్ ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ,అధిక ఫీజుల వసూళ్లు, అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ ఇంటర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని,గుర్తింపు లేని ఇంటర్మీడియట్ కళాశాలలను రద్దు చేయాలని వారిపై కేసులు నమోదు చేయాలని,అధిక ఫీజులు తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ఇంటర్మీడియట్



విద్యాధికారి (డీఐఈఓ) దస్రు నాయక్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

వినతి పత్రం అందజేసిన వారిలో ఏ ఐ ఎస్ ఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి సూర్య తేజ,మహమ్మద్ హామీర్,శివ,చరణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## చిట్యాల పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవం

**చిట్యాల రూరల్, జూన్ 21(వార్తా వేదిక సూర్య):** చిట్యాల పట్టణంలో వ్యవసాయ మార్కెట్ చిట్యాల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతీయ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు నరేంద్ర మోడీ అయిన తర్వాత యోగాకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తుకు తెచ్చిన నాయకుడని నరేంద్ర మోడీని కొనియాడారు. మనసును ఏకాగ్రతను అదుపులోకి తీసుకొని



ప్రశాంతమైన జీవనాన్ని కనుగొనడానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మాస శ్రీనివాస్ కన్నీబోయన మహాలింగం గంజి గోవర్ధన్ జయరాపు రామకృష్ణ కందటి చంద్ర రెడ్డి కంచర్ల శంకర్ రెడ్డి దామరోజు నాగరాజు నల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఏ పల్లి మండలంలో మేడారం గ్రామంలో శనివారం నాడు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం

**దేవరకొండ, జూన్ 21(వార్తా వేదిక సూర్య):** పీఏ పల్లి మండలం మేడారం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఇందిరమ్మ గృహాల పట్టాల పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశానుసారం లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ రమేష్,గార్ల చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని మేడారం పార్వతమ్మ గారి ఇంటికి పట్టా పంపిణీ చేసి వారి కి భూమి పూజ చేసి ఇంటిని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు ఉండాలని పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమం చేపట్టి ప్రతి ఒక్క ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇచ్చే విధంగా ఈ కార్యక్రమం చేపట్టడం ప్రతి పేదవాడికి ఒక వరం లాంటిదని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క అర్హునికి ఇల్లు వస్తుందని ఇప్పుడు రానివారికి వచ్చేదప్ప తప్పకుండా ఇల్లు వస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి ప్రతి ఒక్క హామీని సకాలంలో నెరవేరుస్తుందని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని, అదేవిధంగా కాంగ్రెస్



పార్టీ అమలు చేసినటువంటి ప్రతి ఒక్క పథకాలకు అర్హులైనటువంటి వారికి ఇస్తుందని ఎవరు కూడా అధైర్య పడవద్దని ఇప్పుడు రానివారు వచ్చే మళ్లీ వచ్చే దెబ్బ తప్పకుండా ఇల్లు ఇచ్చే కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున మేము హామీ ఇస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ. కే అనుష, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనయ్య, మాజీ ఉపసర్పంచ్ నక్క సైదయ్య, గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రొంపె అనిల్ కుమార్, మేడారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడారం లింగయ్య, రొంపె నరసింహ్మా, కోమండ్ల శ్రీను, మామిండ్ల అంజయ్య, గన్నబోయిన ముత్యాలు, గన్నబోయిన రామయ్య, దాసరి వెంకయ్య, మేడారం శ్రీనివాస్, పంబలి అంజి, మరియు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాఠ్యపుస్తకాల వ్యాపారుల (బుక్ స్టాల్స్)పై చర్యలు తీసుకోవాలి : పిడిఎస్‌యు

**నల్లగొండ,జూన్ 21(వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా కేంద్రంలో పాఠ్యపుస్తకాల వ్యాపారులు (బుక్ స్టాల్స్ యజమానులు) తమ ఇష్టానుసారంగా పాఠ్య పుస్తకాలను అధిక రేట్లకు విక్రయిస్తున్నారని, తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం మరియు విద్యాశాఖ అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని, పిడియస్ యూ- పి వై ఎల్ నాయకులు డిమాండ్ చేశారు.నల్లగొండ పట్టణంలోని పిడిఎస్‌యు జిల్లా కార్యాలయంలో ఉమ్మడి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు- పి వై ఎల్ జిల్లా బాధ్యులు ఇందూరు సాగర్, పోలే పవన్, బి వి చారి, మాట్లాడుతూ.. జీఎస్టీ పేరుతో పాఠ్యపుస్తకాల వ్యాపారాలు దందా కొనసాగిస్తున్నారని, ఎమ్మార్పీ ధరలకు కాకుండా వారి ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించుకొని ఎలాంటి నియంత్రణ లేకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠ్యపుస్తకాలు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని ఉన్నప్పటికీ, నిబంధనలు ఖాతారు చేయకుండా విచ్చలవిడిగా దోచుకుంటున్నారని అన్నారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థుల వద్ద నుండి మూడు వేల నుండి 15వేల వరకు డబ్బులను




లాగేసుకుంటున్నారని, దీనితో పేద వర్గాలకు చెందినవారు వీరి దోపిడీని నియంత్రించే వారే లేరా అంటూ ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వారు పాఠ్యపుస్తకాలు విక్రయించిన తర్వాత పెద్ద మొత్తంలో నగదు తీసుకొని వారి షాప్ పేరుతో కాకుండా, ఎలాంటి ఆధారాలు లేని నకిలీ బిల్లులను, కొనుగోలు చేసిన వారికి ఇస్తున్నారని అన్నారు. అనేకమంది తమ వద్ద డబ్బులు లేక ప్రతిరోజు కుప్పలు, కుప్పలుగా బుక్ స్టాల్స్ చుట్టూ తిరిగి ధరలు అధికం కావడంతో పాఠ్యపుస్తకాలు కొనలేక తిరిగి వెళ్ళిపోతున్నారని తెలిపారు. పుస్తకాలపై లాభాల వేటలో ఉన్న వ్యాపారులను నియంత్రించి ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠ్యపుస్తకాలు విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని, వారు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

పుస్తకాల పేరుతో విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్న జిల్లా అధికార యంత్రాంగం నిద్రమత్తులో ఉన్నదని ఎద్దేవా చేశారు. వెంటనే ఆక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న విద్యాసంస్థలు మరియు వ్యాపార సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీకి ఎంతో ముఖ్యం

### ప్రస్తుతం ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన వ్యతిరేకత ఉంది

### నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం

### నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ,జూన్ 21(వార్తా వేదిక సూర్య):** కేటీఆర్ క్యాంప్ కార్యాలయం లో... నల్లగొండ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి , పెద్ద సంఖ్యలో హాజరైన నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బి ఆర్ ఎస్ పార్టీ కి ఎంతో ముఖ్యమైనవని. ప్రస్తుతం ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన వ్యతిరేకత ఉందని, ఈ అవకాశాన్ని స్థానిక నాయకత్వం అవకాశం



గా చేసుకుని.. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్,ఎన్నికల్లో.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో ఎన్నికైయ్యే విధంగా వ్యూహాలు రూపొందించుకోవాలని అన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ.. కాంగ్రెస్ వాగ్దానాలు అమలు చేయక, ప్రజలను మోసం చేయడాన్ని,వివరించి ప్రజలకు దగ్గర కావాలని కోరారు. రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి, కనగల్, నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు.. పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకటరెడ్డి లు, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్,ఎంపీ మాజీ ఎంపీపీలు, ఎస్కే కరీం పాషా నారబోయిన బిక్షం, మాజీ జడ్పిటిసిలు తండు సైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి ధోటి శ్రీనివాస్, నాయకులు సింగం రామ్మోహన్ కొండూరు సత్యనారాయణ లొడంగి గోవర్ధన్, మారగోని గణేష్, రావుల శ్రీనివాస్ రెడ్డి, జమాల్ ఖాద్రి సయ్యద్ జాఫర్ రంజిత్,వనపర్తి జ్యోతి, కందుల లక్ష్మయ్య బడుపుల శంకర్ తవిటి కృష్ణ, కడారి కృష్ణయ్య, కృష్ణార్జున రెడ్డి పలువురు మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ కమిటీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

**నల్లగొండ,జూన్ 21(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా, నల్గొండ పట్టణ కేంద్రంలోని వారి విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్ర 1956 లో కలయిక నుంచి విభేదించినటువంటి గొప్ప సిద్ధాంతవాది, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు తిరిగి బావ వ్యాప్తి చేసినటువంటి వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. నిధులు, నియామకాలు, నీళ్ల దోపిడీ గురించి క్లుప్తంగా వివరించినటువంటి



గొప్ప నాయకుడు, వారి ఆశయ సాధన సిద్ధించేంతవరకు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని, నల్గొండ బీసీ సంక్షేమ సంఘం నుండి విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పుట్ట ఎంకన్న గౌడ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, పట్టణ యువజన సంఘం అధ్యక్షులు బీసీ అంబటి శివ, హరి యాదవ్, జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక యోగా శిక్షణ

**నల్లగొండ,జూన్ 21(వార్తా వేదిక సూర్య):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల డైట్ ప్రాంగణంలో సేవా భారతి మరియు సఖి సెంటర్ సంయుక్తంగా విద్యార్థుల కోసం ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. యోగా నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయామాలు, ధ్యానాలు నేర్చుకున్నారు. శరీర ధృడతతో పాటు మానసిక స్పష్టతను కలిగించే యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. యోగా నిత్య జీవితంలో భాగం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి అధ్యక్షులు శిరీష్ , సఖి సెంటర్ నిర్వాహకులు సునీత రెడ్డి , వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ నాగిరెడ్డి , పర్యావరణ ప్రేమికులు సురేష్ గుప్తా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , చంద్రమౌళి , భీమనపల్లి శ్రీకాంత్, యోగి, సేవా భారతి మరియు సఖి సెంటర్ వాలంటీర్లు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.




# యోగ సాధనతో ఆరోగ్యకర జీవనం

### భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్

**నల్లగొండ,జూన్ 21(వార్తా వేదిక సూర్య):** ప్రతి నిత్యం యోగ సాధన ద్వారా , ఆరోగ్యకరమైన జీవితం అలవడుతుందని, భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో యోగ ప్రాముఖ్యం విశ్వవ్యాప్తమైందని, ప్రతి పౌరుడు యోగ సాధన ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకుని, వికసిత భారత్ దిశగా పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగులతో కలిసి యోగ సాధన చేశారు. కార్యక్రమంలో అధికారులు ప్రసాద్, పవన్ , సుమిత్, రాము, సతీష్ రెడ్డి మరియు విశ్రాంత ఉద్యోగి గాంధీ తదితరులు పాల్గొన్నారు.





**చిట్యాల, జూన్ 21(వార్తా వేదిక సూర్య):**

నల్లగొండ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ డా: మాల్యాల పాపయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న గుండ్రాంపల్లి పూర్వ విద్యార్థులు అనుముల శ్రీనివాసచారి. బోడిగె లక్ష్మయ్య కమాటి లింగయ్య నందగిరి ఆంజనేయులు. శివ శెట్టి ప్రసాద్. బుస్సు శంకరమ్మ. గరిషె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ప్రజల మనిషి కామ్రేడ్ వేముల మహేందర్

**- ఎండి జహంగీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి**

**యాదాద్రి భువనగిరి, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలో నిరంతరం ప్రజల కోసం, వ్యవసాయ కార్మికుల కోసం పోరాటం చేసిన నాయకుడు అని ప్రజల మనిషిగా ఎప్పుడూ ప్రజల్లో ఉండే నాయకుడు అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారు మాట్లాడుతూ

యాదాద్రి భువనగిరి జిల్లాలో కూలీ, రైతు, మహిళా, విద్యార్థి, యువజన పోరాటాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు మహేందర్ అని, వ్యవసాయ కార్మికుల కోసం కూలీ పెంచాలని, జిల్లాలో అనేక భూపోరాటలు చేసిన నాయకుడు అని వారు అన్నారు. అదేవిధంగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రజా ప్రయోజనకర పనులు వదిలిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలను కాపాడే పనిలో పడ్డాయని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నారు అని వారు అన్నారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, గడ్డం వెంకటేష్, నాయకులు ఎదునూరి మల్లేష్, ఈర్లపల్లి ముత్యాలు, వల్లబుదాసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రొ.జయశంకర్‌ది ప్రత్యేక స్థానం

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి వేడుకలు**

**సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నిరంజన్ గౌడ్**

**చౌటుప్పల్, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రొఫెసర్ జయశంకర్ ది ప్రత్యేక స్థానమని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ లు తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతి వేడుకలను శనివారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్,



మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, నిరంజన్ గౌడ్ లు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ధ్యాసగా బతికిన ప్రొఫెసర్ జయశంకర్ మార్గంలో కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైంది.

తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచిందని, బాధిత సమాజం గళం విప్పినప్పుడు విద్యావంతులు కలం పట్టాలి అనే ఉద్బోధను జీవితాంతం ఆచరించిన జయశంకర్ నడిచిన దారిని అనుసరించటమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవ రెడ్డి, మాజీ రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శీనువాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అల్మాస్ పేట కృష్ణ, ఉపాధ్యక్షులు మెట్టు మహేశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, యువత అధ్యక్షులు తొర్పునూరి నరసింహ గౌడ్, మాజీ దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు కొండ యాదగిరి, గంగాదేవి రమేష్ బాబు, ఎండీ ముషీర్, శిగ మహేష్ గౌడ్ పొట్లపల్లి శివ, చెవగోని మహేష్ గౌడ్, ఈడుదుల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి : మొగలయ్య

**చౌటుప్పల్, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని రుద్ర హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గట్టు మొగలయ్య డిమాండ్ చేశారు.



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అర్హులై ఉండి రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, మీసేవ సెంటర్లు, తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రజలకు, ప్రభుత్వ అధికారులు స్పందించి అర్హులైన వారికి త్వరగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. రేషన్ షాపులలో సరిపడా బియ్యం సరఫరా లేకపోవడంతో ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని, ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తాహసిల్దార్ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరు వెంకటేష్, జెట్ట కృష్ణ , గంగాపురం నరసింహ, నక్క శివకుమార్, బొల్లమోని నరసింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ లో త్రినేటి పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు

# తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కాంస్య విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రాష్ట్రం విశ్వకర్మ జేఏసీ చైర్మన్ రాయబండి పాండురంగ చారి**

**హైదరాబాద్,జూన్ 21 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ జాతిపిత సిద్ధాంతకర్త స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ జేఏసీ చైర్మన్ రాయబండి పాండురంగ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ .

శనివారం రోజున హైదరాబాద్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా విశ్వకర్మ జేఏసీ పక్షాన ఘనంగా నివాళులర్పించడం జరిగింది .

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాండురంగ చారి హాజరై ప్రసంగిస్తూ జయశంకర్ సార్ అంటే జాతిపిత,జాతిపిత అంటే తెలంగాణ అని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర వహించారని,తెలంగాణ ఎన్నో దశాబ్దాలుగా వివక్షతకు, అసమానతలకు,గురై అన్యాయాన్ని ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నాలుగు కోట్ల జనం భవిష్యత్తు కోసం, వారి బతుకు రాతను మార్చడం కోసం,ఆత్మగౌరవం కోసం, తన జీతాన్ని,జీవితాన్ని ప్రత్యేక



రాష్ట్ర సాధన కోసం, నీళ్లు, నిధులు, నియామకాలే యజెండగా ముందుకు నడిపించిన చరిత్ర జాతిపిత జయశంకర్ సార్ అని అన్నారు .

తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మ పంచదాయల వృత్తులు ప్రపంచీకరణ విధానాల వల్ల వృత్తులు నిర్వీరమై, అర్థాలతో అలమటిస్తూ, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని, వీరికి ప్రత్యేకమైన బడ్జెట్ ఏర్పాటు చేసి జనాభా ధామాషా ప్రకారం నిధులు కేటాయించి, ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అదేవిధంగా ... 50 సంవత్సరాలు నిండిన ప్రతి విశ్వకర్మ పంచ వృత్తిదారులకు వృత్తి భరోసా కింద నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని విశ్వకర్మ జేఏసి పక్షాన కోరారు.

తెలంగాణ రాష్ట్రం ఏమి ఇచ్చిన రుణం తీర్చుకోలేమని ఆయనకు తెలంగాణ జాతిపితగా,తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వం చర్యలు తీసుకొని ఏర్పాటు చేయాలని, చేయని పక్షంలో చేసేదాకా జయశంకర్ సార్ ఆశయాలతో పోరాటాలకుసిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పంచ వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విశ్వకర్మ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి కోటేశ్వర చారి శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ సాంస్కృతిక సారథి ఆర్ కరుణాకర్ జేఏసీ లీగల్ అడ్వైజర్ కాసోజు పాండురంగా చారి విశ్వకర్మ జేఏసీ చైర్మన్ మారోజు సునీల్ కుమార్, విశ్వకర్మ జేఏసీ రాష్ట్ర నాయకులు మోత్కూర్ మల్లాచారి పోలోజు స్వామి చారి ఒంగోజు వేనా చారి ఫిరంగి ధర్మచారి బొల్లోజు రామ్మోహన్ చారి సుబ్రహ్మణ్యం చారి బోనాల రవి చారి నరేందర్ చారి సాయి తేజ తదితరులు పాల్గొని ఘనంగా ఘనంగా జయశంకర్ సార్ కు నివాళులర్పించడం జరిగింది.

# ఆరోగ్య సిద్ధికి ప్రతి ఒక్కరు యోగా చేయాలి

**- బ్రహ్మకుమారి స్వర్ణలత**

**చౌటుప్పల్, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలని బ్రహ్మకుమారి స్వర్ణలత తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని బ్రహ్మకుమారి కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. యోగాను అభ్యసించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే ఎవరైనా వారి కర్తవ్యాలను జయప్రదంగా నిర్వహించగలరు. శరీరానికి, మనసుకు అవినాభావ సంబంధం ఉంటుంది. శరీరాన్ని బుద్ధితో, బుద్ధిని మనసుతో, మనసును ఆత్మతో, ఆత్మను పరమాత్మతో సమ్మిళితం చేయడమే యోగం! బాహ్య, అంతరంగిక శుద్ధి వల్ల ఆరోగ్యం చేకూరుతుంది. ఆరోగ్య సిద్ధికి, ఆనంద లబ్ధికి మన రుషులు అందించిన యోగ విద్య ఎంతగానో ఉపకరిస్తుంది. యోగం అంటే.. యోగ్యతను కలిగించేది. వ్యక్తులలో సుగుణాలను వికసింపజేసేది. ఇంద్రియాలను వశపరచుకుని చిత్తాన్ని పరిశుద్ధం చేసేది. సాధనాపూర్వకంగా మానసిక శక్తులను ఏకీకృతం చేసి, చిత్తశుద్ధితో లక్ష్య సిద్ధిపై దృష్టిని కేంద్రీకరించడమే యోగం. అభ్యాస వైరాగ్యాలతో శారీరక, చిత్త ప్రవృత్తులను అదుపులో ఉంచడం యోగ సాధనలో ప్రధానమైన అంశం. భారతీయ యోగ శాస్త్రాన్ని పతంజలి మహర్షి సూత్రాలుగా ఆవిష్కరించారు. ఈ సూత్ర సమాహారం రెండు విభాగాలుగా ఉంటుంది. హఠయోగం, రాజయోగం అనే ఈ రెండు విభాగాలు పరస్పర ఆశ్రితాలు. శారీరక వ్యాయామ ప్రక్రియలతో దేహారోగ్యాన్ని పెంపొందించేది హఠయోగం. శారీరక సౌష్టవంతో పాటు మానసిక, ధార్మిక, ఆధ్యాత్మిక జాగృతిని పెంపొందించేది రాజయోగం. 'యోగ' అనే పదానికి విస్తృతమైన అర్థం ఉంది. భగవద్గీతలో ఒక్కో అధ్యాయానికి 'యోగం' అనే పేరు ఉంది. యోగ అనే పదం సామాన్య యోగాభ్యాసం కన్నా విస్తృతార్థంలో జ్ఞానబోధ, దివ్య జీవన మార్గ సూచకంగా ప్రతిఫలిస్తుంది. భక్తి, జ్ఞాన, కర్మయోగాలు వ్యక్తుల జీవన అభ్యున్నతిని నిర్దేశిస్తాయని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత ద్వారా వెల్లడించాడు.'వ్యక్తి తనను తాను ఉద్ధరింప చేసుకోవడానికి, ఆధ్యాత్మిక ప్రగతికి, సమాజ హితాన్ని ఆకాంక్షించడానికి యోగ సంవిధానం ఉపకరిస్తుంది' అని ఉపనిషత్తులు ప్రబోధించాయి. స్వలాభాపేక్ష భావనను విడనాడి, సమష్టి తత్వాన్ని, విశ్వ శ్రేయస్సుని, పరహితాన్ని ఆకాంక్షించే విశాల దృక్పథాన్ని యోగ సాధన పెంపొందిస్తుంది.

భిన్నత్వంలో ఏకత్వాన్ని దర్శించడం, అనంత జీవకోటిలో ఉన్న అమేయ శక్తిని అవగతం చేసుకోవడం, సర్వభూత దయ కలిగి ఉండటమే జీవనయోగంగా జగద్గురు ఆదిశంకరులు అభివర్ణించారు. ఆహార, విహారాలలో క్రమశిక్షణాయుత మైన జీవన సరళిని అవలంబించడమే యోగ సాధన పరమార్థం. నిరంతర చైతన్య స్ఫూర్తితో, ఎవరిని వారే ఉద్ధరించుకోవాలనే ఆత్మ వివేచనతో మసలు కోవడానికి యోగా మనకు దారిదీపమై నిలుస్తుంది. ఆనంద మయమైన జీవన మాధుర్యాన్ని ఆస్వాదించడానికి యోగ సాధన అత్యుత్తమంగా ఉపకరిస్తుంది. అంతఃకరణ శుద్ధి, మన శ్శాంతి, ఉత్తమ కర్మాచరణ, సాత్విక జీవనం, సమదర్శనం, సాను కూల దృక్పథం వంటి అంశాలను యోగసాధన పెంపొందిస్తుంది. మానసిక ఒత్తిడి లేని, ఆరోగ్యకరమైన, సంతోషపూర్వక జీవన సరళిని యోగాచరణ సాకారం చేస్తుందన్నారు.

**పైలాన్ పార్కులో.....**

అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పైలాన్ పార్క్ దగ్గర యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ గంగిరెడ్డి శ్రీధర్ రెడ్డి యోగ చేయించారు. నిత్యం యోగా చేయడం వలన మన ఆరోగ్యం బాగుండి మేధస్సు పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో దూడల బిక్షంగౌడ్, రామనగోని శంకరయ్య, కడారి కల్పన, కైరంకొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, రిక్కల సుధాకర్ రెడ్డి, ఉబ్బు బిక్షపతి, పోలోజు శ్రీధర్ బాబు, దిండు భాస్కర్, కడారి ఐలయ్య, యాస అశోక్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, గుండెబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

**దివిస్ పరిశ్రమలో....**

చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెంలోని దివిస్ పరిశ్రమలో యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. యోగా గురువు పాల కూర్ల పాండు దివిస్ ఉద్యోగుల చేత యోగా చేయించారు. ఈ కార్య క్రమంలో పరిశ్రమ జీఎం పెండ్యాల సుధాకర్, డిప్యూటీ జీఎం గరిక పాటి నాగ మల్లేశ్వరరావు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**తంగడపల్లి ఆరోగ్య కేంద్రంలో..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ చింతకింది కాటమరాజు ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వైద్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో, కళాశాలలలో యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని యోగా చేశారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా యోగా వేడుక

**కామినేని హాస్పిటల్స్ ఉచిత సేవల బ్రోచర్స్ ఆవిష్కరణ**

**హైదరాబాద్, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సరూర్నగర్ లోనీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులకు యోగాసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కామేశ్వరరావు ప్రిన్సిపల్ నవీన్ కుమార్ లు ముఖ్య అతిథుల చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వదేశీ భూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ టి సురేందర్ మాట్లాడుతూ ప్రతిరోజు కొంత సమయాన్ని యోగా కోసం కేటాయించడం వల్ల మానసిక ప్రశాంతత శారీరకంగా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు తద్వారా జ్ఞాపకశక్తి చదువులో చురుకుదనం క్రీడల్లో కూడా ఉత్తమ ప్రతిభను




కనబరిచే విధంగా స్వయం ప్రకాశించేలా యోగ ఉపయోగపడుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ డాక్టర్ పరమేశ్వర్ యోగాసనాలను విద్యార్థులతో సాధన చేయించారు. అనంతరం కామినేని హాస్పిటల్స్ పిఆర్వో బి యాదగిరి మాట్లాడుతూ కామినేని హాస్పిటల్స్ లో తలసేమియా బాధితులకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నామని తెలియజేస్తూ కార్యక్రమ ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బ్రోచర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నవారు కామినేని హాస్పిటల్స్ నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలకు గాను కామినేని యాజమాన్యానికి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట్ లైన్స్ క్లబ్ జోన్ చైర్పర్సన్ లయన్ డాక్టర్ బి విజయరంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథులను శాలువాలతో స్కూల్ యాజమాన్యం సత్కరించడం జరిగింది అదేవిధంగా ముఖ్య అతిథులు స్కూల్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్ ను శాలువాతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఇంటి ముందు ఇంకుడు గుంత ఇసుక నింపుతున్న యజమాని నీరజ

**హైదరాబాద్, జూన్ 21 (వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయి ఈ సందర్భంలోనే ఉదయాన్నే యోగా ముగించుకొని తన ఇంటి పెరట్లో గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న ఇంకుడు గుంత నిర్మాణ పనులను పూర్తిచేసుకుని ఇంకుడు గుంతలో స్వయంగా ఇసుకను నింపడం జరిగింది.

ఈ సందర్భంగా కొంపల్లి నివాసులు నీరజ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఈ గర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంతలు త్రవ్వించి సాంకేతిక నిపుణుల సలహాలతో ఇంకుడు గుంతను నిర్మించి వర్షపు నీటిని ఒడిసి పట్టినట్లయితే భూగర్భ జలాలు పెరిగి నీటికి కొరత ఉండదు అన్నారు ఈ సంకల్పంలో ప్రయత్నంగా యూట్యూబ్ లో వెతుకుతుండగా ఈటీవీ లో టెలికాస్ట్ అయినా ఒక ప్రోగ్రాం సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ టి సురేందర్ యొక్క నంబర్ తీసుకొని ఫోన్లో వారిని సంప్రదించగా ఎంతో చక్కగా వివరించి తన స్నేహితుడు అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు ఎం అశోక్ క్షేత్ర సందర్శనకు పంపించడం జరిగింది వారు పూర్తి సమయాన్ని కేటాయించి సాంకేతికపరంగా ఇంకుడు




గుంత నిర్మాణం జరిగేలా కృషి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిరువురికి కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భ జలాలు పెంపు కోసం కృషి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ జల సంరక్షణ యొక్క ఆవశ్యకతను గుర్తించి ఈ అంశంపై అధిక ప్రాధాన్యతతో కృషి చేస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

వేసవిలో వేల ఫీట్ల లోతులోంచి నీరు పైకి రాలేక విద్యుత్ పై భారం పడటమే కాకుండా భూగర్భ జలాలు రికార్డు స్థాయిలో అడుగంటితే అనేక దుష్పరిణామాలు సంభవించే అవకాశం కూడా ఉంటుంది కావున భూగర్భ జిల్లాల పెంపు కోసం సహజ వనరుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నీరజ ఓబుల్ రెడ్డి కోరారు. నీటిని పొదుపుగా వాడుకోవటం అలవర్చుకోవాలని తెలియజేశారు. గో రక్షణ పక్షి రక్షణ పర్యావరణ పరిరక్షణ కోసం తాము స్వయంగా కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## భావితర ఐపీఎస్‌తో సెల్యూట్ స్వీకరించిన రాచకొండ సిపి జి.సుధీర్ బాబు

**ఎల్ బి నగర్, జూన్21(వార్త వేదిక సూర్య):** భావితర ఐపీఎస్ తో సెల్యూట్‌ను, రాచకొండ కమిషనర్ సిపి జి.సుధీర్ బాబు, నేరేడ్మెట్ తన ఆఫీసు ఆవరణలో ఆయన స్వీకరించారు. వివరాలలోకి వెళితే.. వికాస్ ఐఐటి ఒలంపియాడ్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న జి.హృతిక తన యొక్క తండ్రితో సీపీ క్యాంప్ ఆఫీస్ యందు ప్రెస్ మీట్‌కు జరుగుతుండగా హృతిక వెళ్ళింది. ఈ సందర్భంగా సిపి సుధీర్ బాబు హృతికను చూసి అమ్మ పెద్దయ్యాక ఏమవుతావు తల్లి ఆయన అడుగగా, చిన్నారి వెంటనే తాను పెద్దయ్యాక ఐపీఎస్ అవుతాను సార్ జవాబు చెప్పడంతో, ఆయన ఎంతో సంతోషించి, అమ్మ కంగ్రాట్స్ అయితే ఐపీఎస్ డ్రెస్ ఇప్పుడే కుట్టిచ్చి ఇస్తాను తల్లి, చిన్నారికి మాటాచ్చి వెంటనే టైలర్ ఇంటికి పంపించి డ్రెస్సు కుట్టించి ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో అ డ్రెస్సు వేసుకొని ఆ చిన్నారి సిపి క్యాంప్ ఆఫీస్ కి వెళ్లి సిపిని కలిసి





గౌరవ వందనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. అమ్మ నువ్వు భావితరానికి ఐపీఎస్ అయ్యి మాకు ఆదర్శంగా నిలవాలని ఆశీర్వాదంతో పాటు ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

## టేకులసోమారం పాఠశాలలో లీగల్ సర్వీస్ అవగాహన సదస్సు

**- ఏర్పాటు చేసిన సభ్యులు బత్తుల గణేష్**

**వలిగొండ, జూన్ 21( వార్త వేదిక సూర్య):** జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశాలనుసారం శనివారం నాడు మండల న్యాయ సేవ అధికారి సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో వలిగొండ మండలం, టేకుల సోమారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు లీగల్ సెల్ వాలంటీర్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకదుర్గ అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అక్కడ విద్యార్థులకి బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, మారక ద్రవ్యాలు, చెడు అలవాట్లు, టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100, 108, 102, 1093, లీగల్ సర్వీస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 నెంబర్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్ధిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం
22, జూన్ 2025



# సినీ వార్తలు

## హరి హర వీరమల్లు' విడుదల తేదీ ఖరారు



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ చారిత్రక యోధుడిగా కనువిందు చేయనున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకులు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. పవన్ కళ్యాణ్ మొదటిసారి చారిత్రక యోధుడిగా నటిస్తుండటంతో పాటు, భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా చిత్రంగా రూపొందుతుండటంతో 'హరి హర వీరమల్లు'పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

గ్లింప్స్, టీజర్‌లో యోధుడిగా కనిపించిన పవన్ కళ్యాణ్ లుక్ కి, అద్భుతమైన విజువల్స్ కి విశేష స్పందన లభించింది. 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం', 'తార తార' గీతాలు ఒక దానిని మించి మరొకటి శ్రోతలను మెప్పించాయి. రికార్డు వ్యూస్ తో సామాజిక మాధ్యమాల్లో సంచలనాలు సృష్టిస్తున్నాయి. 'హరి హర వీరమల్లు' నుంచి వచ్చే ప్రతి కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచేస్తోంది. ఆ అంచనాలకు తారాస్థాయికి తీసుకెళ్ళేలా.. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ట్రైలర్ త్వరలో విడుదల కాబోతుంది. అంతేకాదు, చిత్ర విడుదల తేదీని కూడా తాజాగా నిర్మాతలు ప్రకటించారు. ఈ చిత్రం జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

## యునానిమస్ బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన ప్రేక్షకులకు థాంక్ యూ

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న లేటెస్ట్ యునినామస్ బ్లాక్ బస్టర్ శేఖర్ కమ్ముల 'కుబేర'. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విసిఎల్‌ఎల్‌పి పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మించారు. జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదలై యునానిమస్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. ఫస్ట్ టైం యునానమస్ గా బ్లాక్ బస్టర్ రివ్యూలు వచ్చాయి. ఎందులోనూ 3 రేటింగ్ కి తక్కువ లేదు. అంత యునానిమస్ గా సినిమా అందరికీ నచ్చింది. నిర్మాతలు సునీల్, పుష్కర్ రామ్మోహన్ కి థాంక్యూ. శేఖర్ తో నాకు ఎప్పటి నుంచో సినిమా చేయాలని ఉంది. సుమంత్, చైతన్య, అమల వీళ్లంతా పనిచేయడానికి ముందు నుంచే శేఖర్ తో వర్క్ చేయాలని ఉండేడి. శేఖర్ కూడా 'మీతో ఒక స్టైలిష్, ఫ్యామిలీ సినిమా చేయాలని వుందని' చెప్తుండేవారు. ఫైనల్ గా మా కాంబినేషన్లో 'కుబేర' వచ్చింది. ఇది బ్యూటిఫుల్ క్యారెక్టర్. నాకు ఎప్పటినుంచో ఒక కొత్త క్యారెక్టర్ చేయాలని ఉండేది. శేఖర్ సినిమాలన్నీ చూశాను. ఆయన క్యారెక్టర్ కి అద్భుతంగా న్యాయం చేస్తారు.

ఈ కథ వినగానే నాది మెయిన్ కరెక్ట్ అనిపించింది. ప్రతి పాత్ర కూడా నేను చేసిన దీపక్ క్యారెక్టర్ చుట్టూనే తిరుగుతుంది. ఈ కథ వినగానే ఇది దీపక్ కథ అనిపించింది. శేఖర్ కూడా దీన్ని అలానే చెప్పారు. దీపక్ క్యారెక్టర్ ఆర్క్ అద్భుతంగా ఉంటుంది. అది నాకు చాలా నచ్చింది. ఈ సినిమాలో మిగతా క్యారెక్టర్ ఆర్క్స్ ఒకేలా ఉంటాయి. కానీ దీపక్ క్యారెక్టర్ లో త్రీ షేడ్స్ ఇచ్చారు. అందుకే ఈ క్యారెక్టర్ బాగా నచ్చి



ఒకే చెప్పాను. నా క్యారెక్టర్ కి వచ్చిన రెస్పాన్స్ గొప్ప ఆనందం ఇచ్చింది. ఫ్యాన్స్ కూడా చాలా హ్యాపీగా ఉన్నారు. మిస్సమ్మ మాయాబజార్ గుండమ్మ కథ ఈ సినిమా అన్నిట్లో కూడా హీరో ఎవరని చెప్పలేం. అందులో కథ హీరో. అవన్నీ కూడా డైరెక్టర్ ఫిలిమ్స్. కుబేర కూడా అవుట్ అండ్ అవుట్ శేఖర్ కమ్ముల ఫిలిం. ఈ సినిమా కోసం ప్రాణం పోశారు అన్నారు.

## జులై 11న రీ రిలీజ్ కాబోతున్న మిరపకాయ్




మాస్‌మహారాజ రవితేజ మళ్లీ తన అభిమానులకు ఫుల్టూ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని అందించేందుకు రెడీ అయ్యాడు. రవితేజ నటించిన 'మిరపకాయ్' మూవీ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా, ఈ సినిమాలో రవితేజ యాక్టింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు ఈ సినిమాను రీ-రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. జులై 11న 'మిరపకాయ్' చిత్రాన్ని రీ-రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు, ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించగా, రమేష్ పుప్పల ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. థమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. 'మిరపకాయ్' మూవీ రీ-రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఇటీవల రవితేజ నటించిన నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమోరీస్ చిత్రం విడుదలై మంచి ఓపెనింగ్స్‌ను రాబట్టుకుంది, అదే తరహాలో మిరపకాయ్ సందడి చేయబోతోంది.



## 'యోగా ఆంథెమ్' సాంగ్ రిలీజ్

మెలొడీ బ్రహ్మ మణిశర్మ కంపోజిషన్‌లో అనంత శ్రీరామ్ సాహిత్యాన్ని అందించగా ఇషాన్ క్రియేషన్స్ సంస్థ నిర్మించిన యోగా ఆంథెమ్ సాంగ్ ను ప్రముఖ దర్శకులు మారుతి రిలీజ్ చేశారు. హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇషాన్ క్రియేషన్స్ అధినేత అశోక్, దర్శకులు మారుతి, లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకులు మారుతి మాట్లాడుతూ – యోగా గురించి మాట్లాడాలంటే చాలా అర్హత కావాలి. యోగా ఆంథెమ్ సాంగ్ ను నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. యోగా ప్రాధాన్యతను గుర్తించి ప్రధాని మోదీ గారు యోగా డేను సెలబ్రేట్ చేస్తున్నారు. విశాఖలో ఆయన యోగా డే సెలబ్రేషన్స్ కు హాజరవుతున్నారు. ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా ఏపీలో జరుగుతున్న యోగాంధ్ర సెలబ్రేషన్స్ లో ఈ యోగా ఆంథెమ్ ఫస్ట్ ప్రైజ్ గెల్చుకోవడం సంతోషకరం. ఈ పాట ద్వారా ఇషాన్ క్రియేషన్స్ అశోక్ మోదీని కలిసే అవకాశం దక్కించుకున్నారు. యోగాకు ఏ మతం లేదు. అందరూ ఆరోగ్యం కోసం యోగాను ప్రాక్టీస్ చేయాలి. మనకు అతి తక్కువ ఖర్చుతో చేసుకునే వ్యాయామం యోగా. ఈ పాటను మణిశర్మ గారు అద్భుతంగా కంపోజ్ చేశారు. అనంత శ్రీరామ్ అందరికీ అర్ధమయ్యేలా మంచి లిరిక్స్ రాశారు. అశోక్ డిస్ట్రిబ్యూటర్ గా నాకు తెలుసు. ఆ తర్వాత డిస్ట్రిబ్యూషన్ లో నష్టాలు వచ్చి కొంతకాలం ఇండస్ట్రీకి దూరమయ్యారు. ఆ తర్వాత సెలూన్, రియల్ ఎస్టేట్ బిజినెస్ పెట్టి మంచి పొజిషన్ కు వచ్చారు. అలాగే అన్ని శక్తి పీఠాలు, జ్యోతిర్లింగాలు తిరిగి, యోగా గురించి తెలుసుకుని, యోగాకు ప్రచారం




చేస్తున్నారు. వారు ఇలాంటి మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నా అన్నారు.

## "స:కుటుంబానాం" టీజర్

ఈ మధ్యకాలంలో కంటెంట్ ఉన్న సినిమాలు ఏ రేంజ్‌లో ప్రేక్షకులని ఆకట్టుకుంటున్నాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కూడా అలాంటి కోవలోకే వెళ్తుంది అని చెప్పచ్చు. ఫ్యామిలీ మ్యాన్ అనిపించుకుంటున్న కథానాయకుడు ఫ్యామిలీనీ హేట్ చేస్తూ కనిపించిన ఈ టీజర్ తో కథ తాలూకు కొత్తదనం చెప్పకనే చెప్పారు దర్శక రచయిత ఉదయ్ శర్మ. మణిశర్మ సంగీతం అందించిన ఈ సరికొత్త కుటుంబ కథా చిత్రంలో రాజేంద్రప్రసాద్, రామ్ కిరణ్, మేఘా ఆకాష్, బ్రహ్మానందం, సత్య, గిరి, భద్రం ముఖ్య తారాగణంగా.. ప్రేక్షకులని అలరించ బోతున్నారు. ఈ చిత్ర టీజర్ విషయానికి వస్తే ఒక పక్క నుండి అర్జున్ రెడ్డి లాంటి వైబ్స్ కనిపిస్తూనే మరోపక్క కుటుంబ సమేతంగా చూసే చిత్రం అని అర్థమవుతుంది. టీజర్ లోని ప్రతి డైలాగ్, విజువల్ ఎంతో



అద్భుతంగా ఉన్నాయి. అలాగే సత్య, బ్రహ్మానందం హాస్యం చిత్రంలో బాగా పండుతుందని అనిపిస్తుంది. మేఘా ఆకాష్ మంచి క్యారెక్టర్ ప్లే చేసినట్లు అర్థమవుతుంది.

## జూలై 4న 'షోటైం' రిలీజ్ డేట్ పోస్టర్ లాంచ్



అనిల్ సుంకర ప్రొడ్లీ ప్రెజెంట్.. స్కై లైన్ మూవీస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కిషోర్ గరికిపాటి నిర్మాతగా మదన్ దక్షిణామూర్తి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం షో టైం.

నవీన్ చంద్ర హీరోగా మీనాక్షి భాస్కర్ల హీరోయిన్ గా నటిస్తున్న ఈ అద్భుతమైన ఎంటర్టైన్మెంట్ చిత్రం జూలై 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర ప్రజెంట్ చేస్తున్నారు. ఈ మేరకు హీరో అడవి శేష చేతుల మీదుగా షో టైమ్ మూవీ విడుదల తేదీని ప్రకటించారు.

ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రేక్షకుడిని థియేటర్లో కట్టిపడేసి, అన్ని వర్గాల ప్రేక్షకులను రంజింపజేసే అద్భుతమైన కంటెంట్ షో టైం మూవీ లో ఉందని చిత్ర యూనిట్ తెలిపింది. హీరో నవీన్ చంద్ర నటనకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. అలాగే బ్యూటిఫుల్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కామాక్షి భాస్కర్ల ఈ చిత్రంలో ఒక అద్భుతమైన పాత్రతో ప్రేక్షకులను కట్టిపడయనున్నట్లు తెలుస్తోంది. విభిన్న పాత్రలతో అలరించే రాజా రవీంద్ర ఈ సినిమాలో మరో అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. అలాగ విలక్షణ నటుడు నరేష్ ఈ సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నారు అని మేకర్ అభిప్రాయపడుతున్నారు. ఇక యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ లో మంచి క్రేజ్ సంపాదించుకున్న హీరో నవీన్ చంద్ర వరుసగా హిట్ సినిమాలతో దూసుకుపోతున్నారు. ఇటీవల ఆయన నటించిన ఎలెవన్ చిత్రానికి మంచి ఆదరణ లభించింది.




## జూలై 11న 'ది 100'

మొగలి రేకులు ఫేమ్ హీరో ఆర్‌కె సాగర్ అప్ కమింగ్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ 'ది 100'. రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తున్నారు. క్రియా ఫిల్మ్ కార్ప్, దమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై రమేష్ కరుటూరి, వెంకీ పూశడపు, జె తారక్ రామ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు గారు లాంచ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్, మెగా మదర్ శ్రీమతి కొణిదెల అంజనాదేవి లాంచ్ చేసిన టీజర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. జూలై 11న ఈ సినిమా థియేటర్స్ లో విడుదల కానుంది. అలాగే ఈ సినిమా నుంచి హే మేఘలే సాంగ్ ని లాంచ్ చేసిన మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేశారు.

ఈ చిత్రంలో ఆర్కే సాగర్ 'విక్రాంత్ ఐపిఎస్'గా నటిస్తున్నారు. వ్యవస్థను సవాల్ చేయడాన్ని భయపడని డేరింగ్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. 'హే మేఘలే' పాటకు హర్షవర్ధన్ రమేశ్వర్ సంగీతాన్ని సమకూర్చగా, శ్రీ హర్ష ఎమ్మానీ లిరిక్స్ రాశారు. ఈ పాట ద్వారా హీరో సమాజంలోని చీకటి శక్తులకు వ్యతిరేకంగా చేసే పోరాటం, అంకితభావంను అద్భుతంగా చూపించారు. రేవంత్, సాహితి చాగంటి ఆలపించిన ఈ పాత, ప్రేక్షకుల మనసుని తాకుతుంది. ఇది విక్రాంత్ ని ఓ గ్లింప్స్ లా ప్రజెంట్ చేస్తూ సినిమా మీద మరింత ఆసక్తిని రేకెత్తించింది. ఈ చిత్రంలో ఆర్‌కే సాగర్‌కు జోడీగా మిషా నారంగ్ కథానాయికగా నటిస్తుండగా, ధన్య బాలకృష్ణ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు టాప్ టెక్నికల్ పని చేస్తోంది శ్యామ్ కె. నాయుడు సినిమాటోగ్రఫీని, హర్షవర్ధన్ రమేశ్వర్ మ్యూజిక్‌ను, అమర్ రెడ్డి కుడుముల ఎడిటింగ్‌ను, చిన్నా ప్రొడక్షన్ డిజైన్‌ను, సుధీర్ వర్మ పెరిచర్ల డైలాగ్స్‌ను అందించారు.

హీరో ఆర్కే సాగర్ మాట్లాడుతూ.. నా జర్నీ గురించి మీ అందరికీ తెలుసు. టీవీ నాకు ఆర్కే నాయుడు లాంటి అద్భుతమైన ఇమేజ్ ఇచ్చింది. సినిమాల్లోకి వచ్చిన తర్వాత కొన్ని క్యారెక్టర్స్ చేశాను. కానీ చాలామంది అభిమానులు, ఇండస్ట్రీ శ్రేయోభిలాషులు "మీకు యూనిఫాం ఉన్న క్యారెక్టర్ సూట్ అవుతుంది, అలాంటి క్యారెక్టర్ చేయండి" అని కోరారు. దానికి సరైన కంటెంట్ కోసం ఎదురు చూస్తూ ఉండగా ఈ సినిమా వచ్చింది. ఈ క్యారెక్టర్ కోసం విక్రాంత్ ఐపీఎస్ గా మళ్లీ యూనిఫాం వేసుకున్నాను. గర్వంగా చెబుతున్నాను, ఇది ఆర్కే నాయుడుని రీప్లేస్ చేసే క్యారెక్టర్ అవుతుంది. ఇది నా ప్రామిస్. గడపగడపకు నేను ఆర్కే నాయుడు పేరుతో వెళ్లాను. ఇప్పుడు నా నుండి ఒక డిఫరెంట్ కంటెంట్ రావాలని, సామాజిక సందేశం ఉండాలని ఈ కథని ఎంచుకున్నాం. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమా చేయడం జరిగింది. అందరూ నచ్చిన తర్వాతే రిలీజ్ చేద్దామని ఫిక్స్ అయ్యాం. ఆ టైం వచ్చింది. జూలై 11కి రిలీజ్ ప్లాన్ చేస్తున్నాం. ఈ సాంగ్‌ని కొరియోగ్రఫీ చేసిన ఈశ్వర్ కి థాంక్యూ.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**